Regd No. N. 45 / M 3313

ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

ఉస్మానియా అల్లరులకమిటీ పనిపూర్తి

గ్రీకుసేనల క్రొత్తవిజయాలు

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ పుష్య శు॥ ౨ (౩౦-౧౨-౧౯౪౦ ఫ.) సోమవారము సంచిక ౬౬

వాలోనావైపు గ్రీకుసేనలయాత్ర

ఇటాలీయులకు బ్రిటిషు విమానాలదెబ్బలు

గతసంచికలో గ్రీకుసేనలకు చిమారాపట్టణము వశమైనట్లుచూచియుంటిమి. గ్రీకుసేనలు ఆపట్టణములో ప్రవేశించిచూడగా అంతయు అంతకుఅక్కడినుండి లేచిపోయినట్టి ఇటాలీయులచే ధ్వంసముచేయబడియుండెను- రోడ్డులపై ఇటాలీయుల శవములు, ఇటాలీయుల యుద్ధసామగ్రి పడియుండెను- గ్రీకులు ఆయుద్ధసామగ్రివంతయు వశపరచుకొనిరి, మరియుఅనేకులు ఇటాలీయసైనికులను ఖైదీలనుగ పట్టుకొనిరి.

ఈ చిమారాపట్టణములో గ్రీకులుఎక్కువగా నుందురు అయినను పోయినయుద్ధాంతములో దానిని స్వతంత్రమైన అల్బేనియాలోచేర్చి స్వాతంత్ర్యమిచ్చియుండిరి- అదియిప్పుడుమరల గ్రీకులకు విజయముచేవశమైనది.

చిమారాను పట్టుకొన్నతర్వాత గ్రీకుసేనలు వాలోనావైపు నడువసాగినవి. ఇటాలీయసేనలు చిమారానుండి వాయవ్యదిశకు పారిపోవుచుండెను. గ్రీకుసేనలు చిమారానుండి ఈశాన్యదిశవైపు కూడపోయి కొన్నిక్రొత్తస్థానములనాక్రమించినవి. మధ్యరంగమందు క్లిసూరకు ఉత్తరమునను, తూర్పునను పోరాడుచున్న గ్రీకుసేనలు ముందువిజయములను చాలముఖ్యమైన ఒకస్థానమును పట్టుకొనినవి.

డిసంబరు ౨౫వతేది క్రిస్మస్ పండుగ మొదటిరోజునాడు గ్రీకుసేనలు [illegible]

[illegible]

"శవము" లేచికూర్చుండుట

కనడాలో ఆరెంజ్ఫ్రీస్టేటులో హారిస్మిత్ అనునతడు న్యూమోనియావల్ల మరణించినట్లుగా అతనికిచికిత్సచేయుచుండిన వైద్యుడు చెప్పగా ఆకళేబరమును సమాధికితీసికొని పోవుటకై ఒక పెట్టెలోపెట్టి, కళేబరమందలిఆత్మ అంత్యక్రియలలో పాల్గొనవలెనను ఉద్దేశ్యముతో పెట్టెమూతతీసియుంచిరి. అంత్యక్రియలలో మంత్రాలుచదువుచుండగా "శవము" అకస్మికముగాలేచికూర్చుండి ఏమిజరుగుచున్నదని అడిగెను. అందుపై అమరణించినవానిని ఆపెట్టెలోనుంచితీసి, పక్కపైకెక్కించిరి.

యుండవచ్చును. ౨౪వతేది గాజాలాలో ఇటాలీయవిమానాశ్రయములపై బాంబులువేయబడినవి. ఇదేరోజు వాలోనా,జానాలపై బ్రిటిషువిమానాలుబాంబులువేయగా ఒకమందుసామగ్రిమప్పపేలిపోయెను ఆస్పాలుపై ౨౫వతేదిరాత్రి దాడిచే అక్కడిమంచినీటి అందుబాటు సౌకర్యములు ధ్వంసమైయుండునని బ్రిటిషువార [illegible]

[illegible]

ఉస్మానియా విద్యార్థుల అల్లరి

విచారణ ముగిసింది

ఉస్మానియావిద్యార్థులుకొందరు ౩-౪ నాసాలవాడు చేసిన అల్లరివిషయములో సర్ వెంకటసుబ్బారావు గారికమిటీవిచారణ పూర్తిచేసినది, మధ్యకాలములో వకీళ్లమార్పుకలిగెను. ఉస్మానియాపక్షాన న॥ అక్బర్ యార్ జంగుబ॥ గారికిమ్మ ఫీసు చాలాఅపారమని తర్వాత దినానికి ౧౦౦ రూపాయిలలెక్కచొప్పున న॥ అస్గర్ యార్జంగుబ॥ గారికువాదులను ఏర్పాటుచేసిరి, గతవారములోనే సాక్ష్యములు ముగిసిపోయెను వకీళ్ళ వాద ప్రతివాదగర్జనలకు అవకాశమియ్యలేదు. "మీవాదము (బహస్) ఏదికలదో దానినిసంగ్రహముగ్గావ్రాసియిమ్ముకొండి" అని విచారకసమితివారాదేశించినందున ఆదేశప్రకారం ఉభయ న్యాయవాదులు తమవాదాలను వ్రాసిసమర్పించుకొన్నారు. ఇకతీర్పు ఒక్కటేమిగిలినది. అదియు ఇంతలో బయటపడగలదుకదా.

బడినది, ఈఐర్లండుభాగము బ్రిటిషువారిపక్షమున చేరియున్నట్టిది.

[illegible]

క్రిస్మస్ సందేశములలోని రాజకీయ రహస్యాలు

ఈ డిసంబరు ౨౫వ తేదిన క్రిస్మసుపండుగయగుటచే క్రిస్మసుసందేశములు పంపుకొనుచుండుట విశేషముగాజరిగినది. అట్టి సందేశములలో ప్రభుత్వాధికారములో పెద్దపెద్ద స్థానములలో నుండువారు పంపిన సందేశములు చూచినచో, ప్రస్తుతపరిస్థితిపై వారి అభిప్రాయములు కనపడగలవు.

మొదటిది క్రైస్తవమతములో రోమన్ కాథలిక్కులకు జగద్గురువగు పోపుగారు తమను తమయధికారమునకు ఎన్నుకొనియుండిన కార్డినలులనబడువారి సన్మానసందేశముల నందుకొనిన తర్వాత, డిసంబరు ౨౪తేదిన బ్రాడుకాస్టు ఉపన్యాసములో శాశ్వత ప్రపంచశాంతికి అయిదు సూత్రములను తెలిపిరి: (౧) ద్వేషని గ్రహము,(౨) అంతర్జాతీయ సహకారమునందు ఏర్పడియున్న అవిశ్వాసమును ఓడించుట, (౩) బలవంతునిదే న్యాయమను భయంకరసిద్ధాంతమును ఓడించుట,

[illegible]

జాతీయ గ్రంథములు

మైసూరు ధర్మవీరులు	౦-౬-౦
పాథమిక స్వత్వములు	౦-౫-౦
కమాల్ పాషా జీవితము	౦-౧౨-౦
(రెండు భాగములు)	
ప్రజలు-ప్రభుత్వము	
బొంబు సంస్థానము	
కాంగ్రెసుసంస్థానములు	౦-౬-౦
సంస్థానసమస్యలు	౦-౬-౦
గాంధీమహాత్ముడు	౦-౧౨-౦
(రెండుభాగములు)	
సత్యాగ్రహ ప్రత్యేక ౙల	
వార్షికమూల్యము	రు ౧-౨-౦లు

దేశోద్ధారక గ్రంథమాల

సికిం[illegible]దాబాదు.

ప్రేమచంద్ కథ

చారిత్రిక గాథ

రాణీసారంధ

అంధకారముయునిశా సమయమున ధసానవది రాళ్ళనసోకి మృదుధ్వని వెడలించుచుండెను దాని కుడిపార్శ్వమున నొక చిన్నకొండపై అరణ్యవృక్షములతో పరివేష్టింపబడిన నొక పురాతనదుర్గముగలదు ఈదుర్గమునకు తూర్పువైపు నొక చిన్నగ్రామముగలదు. ఈదుర్గము మరియు గ్రామమొక బుందేలావీరునికీర్తిని చాటించుచుండెను ఎన్నియో శతాబ్దములు గడచెను దానియందెందరో రాజులు పాలించిరి అస్తమించిరి. మహమ్మదీయులాక్రమించిరి పరాజితులయిరి బుందేలా రాజులొకప్పుడు బలవంతులుగానుండిరి మరొకప్పుడు బలహీనులయిరి. ఇట్టిదురవస్థలతో పీడింపబడనిచోటు ఆప్రాంతములో లేకుండెను. కాని దానిసౌభాగ్యమేమన శత్రువు విజయపతాకము గూడ నాదుర్గముపై నెగురలేదు

ఆకాలములో మనుష్యమాత్రులకు తమపరాక్రమము మరియు బాహుబలమే శరణ్యమైయుండెను ఒకవైపు మహమ్మదీయసేనలు బలవంతముగానుండెను రెండవవైపు బలవంతులగురాజులు తమనిర్బలసోదరులరాజ్యములాక్రమింప సిద్ధముగానుండిరి అనిరుద్ధసింహుడను, రాజపుత్రవీరుడొకడు, పరాక్రమవంతులైన కొందరు రాజపుత్రవీరులగు సైనికులతో, తనకులమర్యాదలురక్షించుకొనుచుండెను ఆతని వివాహమయి మూడు సంవత్సరములు గావచ్చెను కాని అతడెన్నడును తనసతి శీతలాదేవితో ఆనందముగా కాలముగడిపియెరుగడు అరణ్యములలో కొండగుహలయందు, నదీప్రాంతములందే కాలముగడపుచుండెను శీతల, ఎన్నియో మారులతనిని నిరోధించియుండెను, బతిమాలెను. ప్రేమవచనములతో నతనిని మందలించెను కాని నిష్ప్రయోజనమయ్యెను బుందేలావీరుడు స్త్రీల మధురవచనములకు లోబడడు!

౨

నల్లని చీకటికమ్మినరాత్రి ప్రపంచమునిద్రావస్థయందుండెను గగనమందు తేజోమయతారలు మిటుకుమిటుకుమని మెరయుచుండెను శీతలాదేవి విచారముతో పరుండియుండెను ప్రక్కనున్న పరదలగు సారంధ తనమధురగానము వినుపించుచుండెను

శీతల — మనసునొప్పించకుము. ఏమినీకు నిదుర పట్టుటలేదా?

సారంధ — నీకు జోగలపాట వినిపించుచున్నాను వదినె.

శీతల — నాకన్నులకు నిద్రయే లోపమయ్యెను

సారంధ — ఎవరినో వెతుకుటకు వెళ్ళియుండవచ్చును

ఇంతలో ద్వారము తెరవబడెను ఆలసిపోయినశరీరముగల రూపవంతుడొకడు లోనికేతెంచెను ఇతడుఅనిరుద్ధుడు వస్త్రములు జలపూరితములై యుండెను చెం ఆయుధము లేకుండెను శీతల మంచమునుండి దిగ్గునలేచెను

సారంధ. — అన్నా వస్త్రములేల తడిసెను?

అనిరుద్ధుడు — నది దాటివచ్చితి

సారంధ, — ఆయుధము లేమయ్యె!

అని. — శత్రువులు గుంజుకొనిరి

సారంధ — మరి, సైనికులో?

అని — వీరమరణము పొందిరి

శీతలాదేవనెను, "ఈశ్వరుడు మేలుచేసెను—" కాని సారంధ రోషపూరితభావములతో నింపిపోయెను ముఖమండలము మారిపోయెను "అన్నా, నీవు కులమర్యాదల పోగొట్టుకొంటివి ఇటువెన్నడును సంభవించలేదు"

సారంధ - న్నను చాల ప్రేమించుచుండెను ఆమెనోటినుండీ మాటవినగనే అనిరుద్ధుడు సిగ్గుమరియు ఖేదముతో ఒకలుడయ్యెను అనురాగముచే పరాజితమైనవీరాగ్ని మరల ప్రజ్వలించెను. "సారంధా" నీవునన్నెల్లప్పటికొరకు సజీవునిజేసితివి ఈమాటలెన్నటికైనను మరవజాలను"యని నుడువుచువచ్చిన యాకారముతో తిర్గి వెళ్ళెను

అంధకారముగురాత్రి, గగనమండలమందు చుక్కలు ప్రకాశించుచుండెను అనిరుద్ధుడు దుర్గమునుండి వెడలి క్షణములో ... అంధకారము లుప్తమైపోయెను శీతల నతనివెంట దుర్గమునాటివచ్చెను కాని ... నదిదాటి కృష్ణితమైనిపెష్మట విరులమునోవవ యై నేమిచుపోవక నొ ... ని చేష్య ... వచ్చుటకివచ్చెను శీతల అవెవైపు దృష్టిసారి

చి "మర్యాద యి తమంచిగానున్నది"

సార — అవును

శీతల — నీపతియొక్కైన హృదయమందు దాచుకొనియుండెడిదానవు

సార — కాదు, కత్తితో పొడచెడిదానను

శీతల రోషముతోనసెను, "పలకిలో దాచితిప్పదువు నా మాట జ్ఞప్తియందుంచుకొనుము"

సార — ఇటులేయైన నామాటలుగూడ నిజరూపము దాల్చును.

మూడుమాసములతర్వాత ననిరుద్ధుడు మహారాణాను పరాజితునిగానోడ్చి తిర్గిదుర్గమునకు వచ్చెను సంవత్సరముగడచెను జోరాఛాధీశుడగు చంపతురాయను సారంధనిచ్చి వివాహముజేయుడెను కానిఆనాటిమాట లాయుభయనారీమణులహృదయము లందుగూడ మెరమెరలాడుచుండెను.

౩

చంపత్ రాయ మహాపరాక్రమశాలి మరియు ప్రతిభాశాలియగువ్యక్తి ఇతనిని బుందేల్ ఖండవాసులందరు మిక్కిలి ప్రేమించుచుండిరి సింహాసనాధీశుడైనదిమొదలు మొగల్ చక్రవర్తులకు సామంతుడుగానుండినోల్లకి తనభుజబలపరాక్రమముతో రాజవిస్తీర్ణ సంస్కారములు జరుపుచుండెను, తురుష్కసేనలు మాటిమాటికీవీరపురుషునిపైదండయాత్రలుజరుపుచు పరాజితులగుచుండిరి

సారంధయభిలాషపూర్తి జెందెను, పూజలుఫలించెను బుందేల్ ఖండప్రజలందరు నేకధాటిగా నెవరిని తమకులతిలకుడని భావించిరో వరితనుతన వరుడనినిశ్చయించెను, పూర్వపుణ్యఫలమోయనునటుల సారంధవివాహము బలపరాక్రమములతోగూడుకొన్న బుందేల్ ఖండనాయకుడగు చంపత్ రాయతో జరుపబడెను అతనిరాణివాసమందయిదుగురు రాణులుండిరి, కానివారిలో సారంధయే తనకుపూజించు రాణియని, రాజుశీఘ్రముమేగుర్తించెను.

ము విషాదముతోనిండియున్నది ఆనందముగానుండవలయునని నేనెంతయో ప్రయత్నించితి కానిన హృదయమునందేదోబరువుపెట్టినట్లుండును

చంపత్ రాయానందముగా మగ్నుడైయుండెను కావునసారంధ యసంతుష్టగానుండుటకుకారణముతో ఎవరికాదు

చంపత్ నీవీతీరుగానుండుట నాకేమియు తోచకున్నది ఇచ్చటికన్న కారోఛాలో సుఖమెక్కువేమియుండెను

సారంధముఖమెంగ్రబారెను, "మీరు కోపగించుకొనరా నేనొకమాటయడిగెద"

చంపత్ లేదుసారంధా చెప్పుము

సారంధ ఓరోఛాలో నేనొకరాజుయొక్క దాసినైయుంటిని యిచ్చటొకజాగీర్దారు భార్యను. అచ్చటలో కౌసల్యాదేవియున్నట్లు నోరోఛాలో నేనుంటిని కానియిచ్చట పాదుషాసతియొక్క చెలికత్తెను ఏపాదుషాఎదుట నేడుమీశిర్ము వంగుచున్నదో, నిన్నటిరోజుపాదుషా మీపేరువిన్న తర్వాతమున గడగడలాడుచుండెను రాణిని చెలికత్తెయగుటకు నామనమొప్పుకున్నది మీకీ భోగవిలాసముయు చాలకొద్దివెలలోకొంటిరి

చంపత్ రాయ కండ్లుమూసిన పొరలు తొలగెను అతనిపుడు సారంధయొక్క ఉచ్చాభిప్రాయము తెలిసెను తల్లిపుత్రు లేని బాలుని తల్లిమాటవినగా నేవిధముగానేడ్చెదరో నదేవిధ మాతృభూమియగు నోరోఛాదృశ్యము జ్ఞప్తికిరాగా చంపత్ రాయ నేత్రములు జలపూరితములాయెను అవరంపుక్త అనురాగగానముతో సారంధను కౌగలించి హృదయముతో నంటిపట్టెను

౪

చాలాకాలము దల్లిసెవబాసినపుత్రుడు రాగా, తల్లిహృదయమేరీతివికసించునో చంపత్ రాయ రాగా, బుందేల్ఖండమువికసించెను ఓరోఛా భాగ్యములుఫలించెను మంగళవాద్యములు మ్రో

అనువాదకులు

దామిడి రంగారెడ్డిగారు

కాలవైపరీత్యముచే చంపత్ రాయ మొగల్ చక్రవర్తి కోపితుడు గావలసివచ్చెను రాజ్యభాగమంతయు నెమ్మదిగు పహాడిసింహునకొప్పగించి అతడువహాలీయందు నివసించవలెనను షాహజహాన్ చక్రవర్తి రాజ్యకాలముయొక్క అంతిమఘట్టమది చక్రవర్తి ప్రథమపుత్రుడగు దారాషికో రాజ్యకార్యముల నిర్వహించుచుండెను, ఇతడు న్యాయాన్యాయ విచక్షణుడు ఉదారస్వభావుడు ఈయువరాజునకు చంపత్ రాయశౌర్యపరాక్రమములుచూచినతని నాదరించి బహుమూల్యమగు కాలపిజాగీరుగాయిచ్చెను దానిఆదాయము తొమ్మిదిలక్షలు, చంపత్ రాయకు ప్రతిదినము సంభవించుచుండినయుద్ధములు మరియు రక్తపాతములు దొలగిపోయెను భోగవిలాసము ప్రబలించెను అతనిసమయమంతయు ఆమోదప్రమోదచర్చలతో గడచుచుండెను. రాజవిలాసములోమునిగియుండెను రాణులు బహుమూల్యాభరణములతో సంచరించుచుండిరి. కాని రాణి సారంధముఖకమలము వాడిపోయి విషాదచిహ్నములు గోచరించుచుండెను ఉదాసీనురాలైయిటులగా కాలముగడపుచు. ఈఐశ్వర్యములు భోగభాగ్యములు, క్రీడావిలాసములాయువతికి వికారముగా గన్పట్టుచుండెను,

ఈఉదాసీనభావముచూచి చంపత్ రాయొకదినమున ప్రియపత్నిని ప్రేమవాక్యములతో నాంగలించెను, "సారంధా నీవెప్పుడును చిన్నబోయియే యుందువు ఏముద్దునవ్వ నేనెన్నడును చూడకపోతిని ఏమి, నీవునాతో అసంతుష్టురాలవైతివా?" సారంధ, జలపూరితనయనములతో "స్వామీ! మీరింకా విచారించుగూడదు. మీరెచ్చట ప్రసన్నులైయుందురో నేనచ్చటానందముగానుందును"

చంపకొండ ప్రేమలత వాడిపోవుచున్న ... నేనిప్పటికి వచ్చినదానిగాంచి ... నీవెప్పుడును ... నాకు చెప్పుము ...

సారంధ ప్రాణనాథా నేనేగర్గమునకు ... ప్రశ్నలు మీరడుగుచుంటిరి నిజముగానామనయుంచబడెను సారంధ కమలనేత్రములు జాతీయాభిమానముతోనిండియుండెను కొన్నాదినములుగడచెను షాహజహాన్ చక్రవర్తి రోగగ్రస్తుడాయెను పాదుషాపుత్రులలో మొదటినుండియు హెచ్చుచున్న ఈర్ష్యాగ్ని ప్రచండజ్వాలరూపముదాల్చెను సంగ్రామ యత్నములుపూర్తియయ్యెను మురాద్ మరియు ముహియుద్దీన్ (ఔరంగజేబు) తమసేనలాయత్తపరచి దక్కనునుండి బయల్దేరిరి వర్షాకాలము నది, వాగులవంకలు జలపూరితములైయుండెను పర్వతములు, వనములు పచ్చనిగడ్డితో కన్నులకింపుగానుండెను ఉత్తరప్రాంతము వివిధరంగులగు పుష్పవృక్షములతో తనసౌందర్యమును వెదజల్లుచుండెను

మురాద్ మరియు ముహియుద్దీన్ ఆశాసముద్రమునమునిగి యానందముతో వచ్చుచుండిరి చౌల్పూరు సమీపమున చంబలానదితీరమున విడిసెనిరి రెండవవైపు చక్రవర్తి సేనలుగూడవచ్చియుండుటచూచిరి

ఎదుటభయంకరమగు ప్రవాహము మరియు యినుపగోడతో సరిపోల్చబడిన చక్రవర్తిసైనికులజూచి యాయుభయసోదరులు చింతాసాగరమునమునిగిరి ఏమియుదోచక, చంపతురాయకు, మాకు నుగుచున్న నావనుద్ధరింపుడి''ని సందేశమంపిరి

రాజుభవనమునకరిగి రాణిసారంధతో, "దీనికేమిప్రత్యుత్తరమిత్తు"

సారంధ — మీరు సహాయముచేయవలయును

చంపత్, — వారికిసహాయమొనర్చిన దారాషికో ఆగ్రహించునుగదా?

సారంధ — నిజమే, కానిశరణాగతుల రక్షించవలయునుగదా?

చంపతు — ప్రేయసీ, విచారించిపలుకుటలేదు

సారంధ — ప్రాణనాథా! ఈమార్గముకఠినమైనదని నేనెరుంగుదును మరియు మనవీరులరక్తము జలమువలె ప్రవహించును. కానిమనరక్తము చంబలానదియొక్క ప్రవాహమువలె రదేయును చంబలానది ప్రవహించునంతకాలము దానితీర మునవీరులకీర్తిని పాడుచుండునని విశ్వసించుడు ... ఏకాకిగా ...

కాకిం మాడుడు

ఎలుకల చంపలేని ప్రజల మొర

(ఒక విలేఖరి)

సాహెబునగరము, పోస్టు (సరూరునగరము) ౨౧-౩-౧౩౫౦

సాహెబునగరము జాగీరు నవ్వాబు సాలార్జంగు బహద్దరుగారిది ౧౩౫ బహ్మన్ యాగా మానికి ఎపిడిపబ్లిక్ హెల్తుడాక్టరుగారట ఎలుకలబోనులను పంపి ప్రతియింటికి ౨ కె బోనులు దయచేసిరి. మరునాడు ఉదయమే బోనులు గుంచక వాలంటీర్లు లవటంనుండి చాలా ఎలుకలు వాటిలో పడినవి కాని మా గ్రామ ప్రజల దురదృష్టవశమున మరునాడు డాక్టరుగారు రాలేదు బోనులు యిచ్చినవారున్నూ రాలేదు, ఇట్లా వాటిని ౨౦ బహమన్ వరకు బోనులలోనే ఉంచట మయింది. కొన్ని చచ్చి దుర్వాసన చెప్పతరముకాకుండా గ్రామమంతా వ్యాపించెను తుదకు మా అదృష్టవశాత్తు ౨౧ బహమన్ నాడు ఒక మనుష్యుడు వచ్చి బోనులయుక్తం తరలిపోయినాడు ఇదిమాకు కలిగిన ప్రారబ్ధం

సవరణ

౨౧-౨-౫౦ తేదీ గోలకొండపత్రిక సంచిక ౫౬ సం, ౧౩౫ లో కరీంనగర జిల్లావార్తలలో "కరీంనగర్ మోటార్ అండ్ ఆయిల్ కంపెనీ విద్యాసాగరుగారి విపరీతచర్యలు" శీర్షిక క్రింద "శ్రీవిద్యాసాగరరావుగారు జనరల్ మేనేజరు, నరసింహమూర్తిగారిని కొట్టబోయినారట, తిట్టినారట," యను మొదలగువిషయములు తెల్పబడి ప్రకటింపబడెను. తర్వాతయీవార్త అంతగా సరియైనది కాదని తెలసినది మూర్తిగారు కూడ కొన్నిదినములు సెలవుపై మాత్రము స్థలాంతరము వెళ్ళి తిరిగి తన యుద్యోగములోనే ప్రవేశించినట్లు తెలియుచున్నది.

పై వార్తమూలమున శ్రీవిద్యాసాగరరావుగారికి మనోబాధ కలిగియుండును. కావున యిందు మూలమున క్షమి పవేడుచున్నాను

ఇట్లు,
విలేఖరి
కరీంనగరు.

టి. కుటుంబశాస్త్రిగారి ఆగమనము

ఖమ్మం, డిసంబరు ౨౮

నిన్నటిదినము నిజదవోలునుండి ప్రఖ్యాతహరిజనసేవకులును గ్రంథాలయోద్యమమునందు నేర్పరులును (ఆవయూర్) దివ్యజ్ఞానసమాజసభ్యులు నగు, టి కుటుంబశాస్త్రిగారు మాగ్రామము విచ్చేసిరి యీదినము జేశోద్ధారక హరిజన పాఠశాలకు విచ్చేసి కను శ్రద్ధతో విద్యార్థులను పరీక్షించిరి హరిజనవాడలను తిరిగి యిచ్చటహరిజన సేవా సంఘము చేయు కృషికి చాలా మెచ్చుకొనిరి చేతిపనులు చాలా అవసరమనియు, వానినికూడా ప్రారంభించవలసినదనిసలహ నిచ్చిరి శ్రీవారు పురప్రముఖులతోను, అధికారులలో కొందరితోను, నాయకులతో సకలని ముచ్చటించిరి

విజ్ఞానవికేతన గ్రంథాలయమును కన్న శ్రద్ధతో పరిశీలించి అచ్చటి నిర్వాహకుల శ్రద్ధకు చాలా మెచ్చుకొనిరి ౦తప్పుదలతో యింత శ్రద్ధగా ప్రతి గ్రంథాలయని ర్వాహకులు కృషి చేసిన ప్రజలు విజ్ఞాన వంతులగుట కెక్కువ కాలముపట్టదనియు ప్రజా సంస్థలన్నింటిలో గ్రంథాలయోద్యమమే చాలాముఖ్యమగు తల్లిసంస్థ యనియునుడివిరి మరికొన్ని సలహాలనుకూడా నొసంగిరి

నూగంటి కృష్ణమూర్తిగారి నిర్యాణము

శ్రీ నూగంటి కృష్ణమూర్తిగారొక ఉత్సాహముకలిగిన ప్రజాసేవకులలోనొకరు వీరుగాయకులు నటకులునై ఓరుగల్లుమండలమున ప్రఖ్యాతివహించినవారు వీరు యిచ్చిన గ్రామఫోను రికార్డులు రెండును కర్ణానందముగానుండుటచే ఎక్కువగా వ్యయము కాజాలచ్చెను శ్రీకృష్ణమూర్తిగారు హాస్యరసపాత్రలను పోషించుటలో అతిసమర్థులు-సినీమా ప్రపంచమున జొరబోవుసమయమున యిరువది నాల్గు సంవత్సరములైనను పూర్తిగాని యావనయునుందని మరణము పురజనులకు మిగులసంతాపము కలిగించినది

వీరు నిన్నటిదినము హఠాత్తుగా అపస్మారకులై సాయంతము సుమారు ౫ గంటలకు కాలధర్మము నొందిరి వీరి ఆత్మకు శాంతిచేకూరుగాక

కలరా

కందవాడ గ్రామము తాలూకా కొత్తబాదుకు చెందినది, ఈ గ్రామమువ్యాపల్లెలలో కొన్నిదినముల క్రింద ప్లేగువ్యాపించి, కొందరు మరణించినందున, ఊరిబయలుపలగుడిసెలలో నివాసము యేర్పాటు చేసుకొనియుండగా, కలరా (వాంతిభేదులు) వ్యాపించినందున, మహమ్మారి వాతము కొన్ని గ్రామాదులలో ముడుపులుకట్టి జాతుబలులు జరుపు ప్రయత్నముచేసియుండిరి, కాని గుండాలయను గ్రామములోమాత్రమే జాతుబలులజరిపెవారు మిగతి క్రింది గ్రామాదులవారు కార్తికమాసము గోభజనలుజరిపి శాంతిరాజులు బీదలకు అన్నదానములుచేసినారు, కందవాడలో హనుమత్ జయంతి యనుపేరుతో మూడుదినము ఆనగా మార్గశిర శు॥ 3 మొదలు ౫వరకు బీదలకుసమారాధనజరిపినారు చేవెల్ల గ్రామములో వెంకటేశ్వరజయంతి యనుపేరుతో శు ౭ మొదలు ౧౦ నాటివరకు జరిపినారు యేటిమ్యేరశల్లిలో నరాల మల్లయ్యగుప్త బుచ్చిరెడ్డి పటేలుగారు సుమారు రు ౧౫౦౦ వ్యయములతో ౭౧ మొదలు ౫ దినాలవరకు వేలబీదలకు అన్నదానముజరిపినారు పామెనయను గ్రామములో ౪ మి నుండి ౭ దినాలవరకు అన్నదానముబీదలకుజరిగెను. చందవెల్లి ఇంకా కొన్ని గ్రామములలోగూడ ఇట్లేజరిగినటు తెలియుచున్నది

తాలూకా పర్గికి చెందిన పామెన, అల్లవాడ, తాళ్లపల్లి మొదలగుకొన్ని గ్రామాదులలో పునాసపంటలు ఫలించలేదు రబ్బీకూడ ఏమిఫలించు అశలేనందున (మహబూబునగర్) జిల్లా తాలూక్దారుగారికి పన్నులమాఫీలకై విజ్ఞప్తులు పంపుకొనునట్లు తెలియుచున్నది,

ఆంధ్రమహాసభా స్థాయిసంఘ ప్రకటన

మల్కాపురం మహాసభానంతరం ప్రథమకార్యకారిణీసభలో న్యాయసాధనము, పట్టేదార్లసహాయార్థము ఉచిత న్యాయసహాయము చేయుటకై అంగీకరింపబడిన నిర్ణయముప్రకారము స్థాయిసంఘమునుండి సహాయముచేసినవివరము

మహబూబునగరం జిల్లాలో చేయబడిన మురాఫాలు (౬౨)

బాగాయతు	,	(౫)
నిజామాబాదు కోర్టుఆఫ్ వార్డ్సు	,,	(౪)
సాలారుజంగు స్టేటులో	,,	(౨)
మొత్తము		(౭౩)

మురాఫాలు

వీటిలో (౫) నామంజూరు అయినవి (౭) మురాఫాలు పరిష్కారముకాక ఇంకా వాయిదాలోనున్నవి తతిమ్మ (౬౫) మురాఫాలలో కొన్ని పూర్తిగాను, మరికొన్ని కొంతమార్పులతోను మంజూరుకాబడినవి

పైమొత్తము మురాఫాలు దాఖలుచేసినవారి సంఖ్య (౧౨౮) యైయున్నది ఇందులో (౧౧) రు మహమ్మదీయులుకూడ చేరినారు ఒరస్థానమునకు పైరవికై వెళ్లినప్పుడు ప్రయాణపుఖర్చులు ముకాఫా చేసినవారినుండితీసుకొనలేదు

జిల్లా సంఘములపక్షమునచేసిన న్యాయసహాయసందర్భమున ఇంతవరకు సరియైనఅంకెలు ఈ కార్యాలయమునకుచేరలేదు ఆయాజిల్లాసంఘములు వివరములుపంపుటకుకోరినవి వివరములుమాకు చేరగానే పత్రికాముఖమున దేశీయులకు తెలిసికొనటకుగాను ప్రకటింపబడును,

ఇట్లు
వెల్దుర్తి మాణిక్యరావు,
సం కార్యదర్శి,

శ్రీ ... గారు

... సుల్తానుబజారు స్థానికులలో నొకరగు శ్రీయుత మహేశ్వర దత్తాత్రేయ జమదగ్నిగారు ౧౫ బహమన్ ౧౩౫౦ ఫ నాటిరాత్రి ఉస్మానియా దవాఖానాలోపరలోకగతులైరి వీరిశవమును ఊరేగింపుతో ఉదయము ౯ గంటకు ... వాలనుండి కాచిగూడ హిందు శ్మశాన టి గొంపోయి దహనసంస్కారములను జరిపిరి. అకాలమరణముచలన హిందూసంఘమునకు తీరని నష్టమువాటిల్లినది పరమాత్ముడు వారిఆత్మకుశాంతిప్రసాదించుగాక

గోలకొండపత్రిక

వి(క్రమనామసం॥ర పుష్య శు॥ ౨

సోమవారము

మన వర్తమాన భవిష్యత్తులు

రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరీగారు అసామాన్య వ్యక్తులు. (ప్రపంచ ఖ్యాతి గాంచిన రాజకీయవేత్తలు. ఉత్తమ(ప్రజా ధురీణులు. వీరు మన అదృష్ట విశేషము చేత మన (ప్రధానామాత్యులై యున్నారు. వీరికాలములో మన రాష్ట్రమందనేక మార్పులు కలిగినవి. ఇంకను కలుగుచున్నవి. వీరికాలములోనే పాతపద్ధతిలో మార్పుకలిగినది. రాజ్యాంగసంస్కరణములు (ప్రసాదితములయ్యెను. అవి హిందూ మునల్మానులకు ఉభయులకును (కారణాలు వేరైనను) అసంతృప్తికరముగా నుండినట్లు వ్యక్తావ్యక్తముగా వెల్లడింపబడియుండెను అమాటవేరు, మార్పే మో అయింది. మరి శాసనాలలోను. అనేక కొత్తశాసనాలు కావింపబడెను. అందు ఒక్కశాసనంమాత్రం బాగాలేదు. అది (ప్రజారక్షణశాసనం. అదితప్పితే తక్కినవన్నియు రైతులకేమి, (ప్రజలకేమి చాలా ఉపకారకరముగా ఉన్నది. రైతులను అప్పులనుండి రక్షించుట, భగేలాలకష్టాలను తొలగించుట వడ్డీభూతాలకుచ్చాటన మంత్రం చదువుట, సర్కారీబెంకుల స్థాపించుట ఇట్టివన్నియు వీరికాలములోనే కావింపబడినవి.

(శ్రీవారు ౧౮ బహమన్‌నాడు స్థానిక శాసనసభయొక్క వార్షికోత్సవములో కావించిన గంభీరమైన అభిభాషణము ఇంకను రాష్ట్రమంతటను (ప్రతిధ్వనించుచున్నది. (శ్రీవారి మూలాన రాష్ట్రములో అయినట్టి అభివృద్ధులను వారి మహోపన్యాసములో (ప్రకటించియున్నారు. (శ్రీవారి అభి(ప్రాయాలు చాల గంభీరముగా నుండును. ముఖ్యాంశాలనుగూడ వారు సూచనమాత్ర... చేయుచుందురు. అందుచేత వారి అభిభాషణములో (ప్రత్యక్షరముకూడా విలువగలదై యుండును.

డిండీనది ఆనకట్టవిషయమై ౧౩౫౨ ఫసలీవరకది పూర్తియగునని తెలిపినారు. అంతకన్న ముఖ్యమైనట్టి విద్యుచ్ఛక్తి ఇప్పటికేమో మూలబడినట్లే.

(ప్రభుత్వము వారు (బహుశా (ప్రభుత్వ (ప్రకటనశాఖవారిద్వారా) ఉర్దూ, ఇంగ్లీషు. తెలుగు. మరాఠీ. కన్నడీభాషల లో ఒక పత్రికనుస్థాపించి నడుపనున్నారు. అయితే ఇదివారపత్రికగా ఉండునా? మైసూరు ఇన్ఫర్మేషన్ బులెటిన్‌వలె మాసపత్రికగా ఉండునా? ఢిల్లీలోని (బిటిషు(ప్రభుత్వంవారి ఇండియన్ ఇన్ఫర్మేషన్ వలె పక్షపత్రికగా ఉండునా? ఏదియు వెల్లడికాలేదు. మన (ప్రభుత్వమువారు పత్రికను నడుపుటకు (ప్రారంభించినతర్వాత కొన్ని స్థానిక పత్రికలకిచ్చు ఉచిత తంతీవార్తలను నిలిపి వేయుదురనుకొందుము.

(గ్రామాలలోనిజనుల ఆరోగ్య సౌకర్యాలలో మంచినీటివసతి అగ్రస్థానం వహించునట్టిది. రాయచూరు. గుల్బర్గా జిల్లాలలోమాత్రమే ౨౬౩౬ బావులు (త్రవ్వినారు. ఇది చాలాగొప్పవిషయము. సర్కారువారు (ప్రజలద్రవ్యాన్ని పెట్టి పరిజలసౌకర్యానికై బావులుత్రవ్వితే అందు హరిజనులకేమైనా హక్కున్నదాలేదా? (గ్రామాలలో నీటివిషయమై హరిజనుల కుండేకష్టాలు తుదకు కుక్కలకు, పందులకుగూడా లేవని చెప్పితేచాలును. ఇది మన సనాతన వర్ణా(శమధర్మ వ్యవస్థాపరిపాలన ఫలితము. రాయచూరు గుల్బర్గాజిల్లాలలో చౌటనీరు పాతాళాన దొరకుట సాధారణవిషయము, అట్టిచో (గ్రామానికి ఒకటివిశేషించి రెండుబావులుత్రవ్వితే చాలా గొప్పసంగతి. కావున సర్కారీబావులలో హరిజనులకును నీరు తీసుకొను అధికారముకలదని (ప్రభుత్వం వారు (ప్రకటింతురా?

హైదరాబాదురాష్ట్రము యుద్ధములో చేయుచున్న సహాయాన్ని గురించి సర్ అక్బరు హైదరీగారు గావించిన (ప్రకటనవల్ల రాష్ట్రగౌరవమురింత హెచ్చుచున్నది. మొత్తముపై (శ్రీవారి యుపన్యాసము అనేకవిధాల చాలము ఖ్యమైనట్టిదనుటలో సందేహము లేదు.

—

ధన్యవాదము

(శ్రీమాన్ మందుముల నరసింగరావు గారు తమ పేరనున్న రెండు హిందూ ధార్మిక శాసనాలను ఉపసంహరించుకొనినవిషయము గతసంచికలో ముద్రించినాము. వారు చూపించిన కారణాలలోని (ప్రత్యేకరములతో మేమేకీభవించుచున్నాము. వారుచేసిన ఆయుత్తమ కార్యానికి మేమువారిని అభినందించుచున్నాము.

—

కౌలుదార్ల శాసనము

ఇప్పుడే అగుటలేదుకాని దాన్ని (ప్రత్యేకసమితిలో ఆలోచించుటకై హైదరాబాదు శాసనసభవారు ఆజ్ఞాపించినారు. అంటే ముందుసంవత్సరము అది శాసనముకాగలదని చెప్పవచ్చును. హైదరాబాదు రాష్ట్రములోని పట్టాదారులును, జాగీర్దారులును, భూస్వాములును ఈ చిత్తుశాసనమును బాగుగాగమనించగలరని కోరుచున్నాము. బాల్యవివాహ నిషేధ శాసనముపై (ప్రజాభి(ప్రాయము తీసికొనినట్లుగానే ఈశాసనముపై వ్యవసాయకుల అభి(ప్రాయము తీసుకుంటే బాగుంటుందని మాసూచన.

—

హైద్రాబాగ్ వైమానికులు

హైదరాబాదు(దక్కన్), బహమన్ ౨౫

హైదరాబాదులో నియమాలలో మెకొని కలుగా పనిచేయుటకు ౯౨ మందిని తీసుకొన్నారు. ఇండియా ఎం (ప్రశిక్షణపువిమానాలలో పనిచేయుటకు తక్షణమే ౩౨ మందిని పలిపించినారు. ఈసందర్భములో రై-అ-నర్ అక్బర్ హైదరీగారు వారిని సాగనంపుటకై ఒకసభచేసి వారికి హితోపదేశములుచేసి ఆశీర్వదించిపంపిరి.

—

భారతీయులకు బ్రిటిషు పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

భేదములను లెక్కించక బ్రిటనుకు తోడ్పడుడు

(బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలోని కొందరుసభ్యులు భారతదేశము ఇపుడు (బ్రిటనుతో తమకుగలభేదములను లెక్కించక యుద్ధములో జయము సాధించుటకు తోడ్పడవలెనని కోరు ఒకదీర్ఘవిజ్ఞప్తి పత్రముపై సంతకములుచేసి (ప్రకటించినారు. ఆసభ్యులలో అనేకులు భారతదేశమందు గవర్నరులుగానో, వైస్రాయిగారి కార్యనిర్వాహకవర్గ సభ్యులుగానో, ఇతర(ప్రభుత్వాధికారులుగనో పనిచేసియుండినవారై యున్నారు. ఇంతవరకు భారతదేశపు వైస్రాయిగారును, సెక్రిటరీఆఫ్‌స్టేట్ అగు అమెరీగారునుచేసిన (ప్రకటనలలో ఉన్నదానికంటె ఎక్కువ ఏమియు ఆ విజ్ఞప్తిలో లేదు.

భారతదేశ నాయకులందరును ఒక్కమాటగా (బ్రిటనుచేసే యుద్ధ(ప్రయత్నాలకు నిండుమనస్సుతో తోడ్పడక కొందరు ఊరకుండుటయు, కొందరు వ్యతిరేకించుటయు, మొత్తముమీద వైస్రాయి, అమెరీగారల సూచనలకు అంగీకరించక పోవుటయు జరుగుటకు కారణము కేవలము అనుమానముతప్ప వేరేకారణము లేదనియు, వాస్తవములో (బ్రిటిషు(ప్రజలు భారతదేశమునకు సంపూర్ణ రాజకీయస్వాతంత్ర్యము నివ్వవలెనని స్థిరసిద్ధయము కలిగియున్నారనియు, అమెరీగారు చేసిన సూచనలు ఎట్టిసద్భావముతో చేయబడినవో భారతీయులు (గ్రహించవలెననియు, (బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభవారికి భారతదేశమును (బ్రిటనుయొక్క మిత్రముకంటె తక్కువయనుభావన లేనేలేదనియు తాము నిక్కపటముగా చెప్పగలమనియు-ఆవిజ్ఞప్తిలో చెప్పబడినది. కాబట్టి (బ్రిటిషు(ప్రజలు, (బ్రిటిషుపార్లమెంటు భారతదేశమునకు స్వరాజ్యమునిచ్చుటకు (ప్రతికూలురనుఅనుమానముతో (బ్రిటనుకు యుద్ధసహాయము చేయకుండుట తగదని చెప్పబడినది. భారతదేశము అధినివేశ(ప్రతిపత్తికి చేరవలెనని (బ్రిటిషు(ప్రజలు మనసార కాంక్షించుచున్నారు. ఆ(ప్రతిపత్తికి చేరుటకు తగినసాధనసంపత్తి సమకూర్చుకొని ఆ(ప్రతిపత్తికిచేరండి, అప్పుడు మాకు సంతోషమేఅని (బ్రిటిషు(ప్రజలభావమని విజ్ఞప్తిపత్రములో చెప్పబడినది- సంపూర్ణస్వాతంత్ర్యము కావలెననికోరు వారలకు విజ్ఞప్తిపత్రములో ఆ సంపూర్ణస్వాతంత్ర్యముకంటె (బ్రిటిషుసామ్రాజ్యములో నుండుటయే ఎక్కువమేలని సమాధానమీయబడినది- ఎట్లనగా, (బ్రిటిషుసామ్రాజ్యములో ఉన్నందువల్ల భారతదేశము యొక్క స్వాతంత్ర్యము సురక్షితము గానుండుటయేగాక, సాధ్యమైనంత ఎక్కువ స్వాతంత్ర్యము ననుభవించవచ్చునట-

ఇక భారతదేశ రాజ్యాంగసమస్యవిషయము, దీనివిషయములో విజ్ఞాపకులు చెప్పినదేమనగా, ౧౯౩౫సం॥పు రాజ్యాంగము భారతదేశంలో ఏపక్షమువారికిని ఇష్టము కాలేదని (బ్రిటిషు(ప్రభుత్వమువారే (గ్రహించినారు- కాబట్టియే యుద్ధానంతరము నూతనరాజ్యాంగ నిర్మాణసమస్యనంతయు మొదటినుండి కొనవరకు (క్రొత్తగా ఆలోచించే(ప్రయత్నంలో దిగగలమన్నారు-ఈసమస్య పరిష్కారమగుటకు నిజమైన పెద్దచిక్కు భిన్నమతములవారికి అంగీకారమయ్యే ఏర్పాటు కుదురుటయే ఇట్లని (బ్రిటిషు(ప్రభుత్వమువారు చెప్పుటవల్ల భారతదేశానికి ఏదోఒకసాకుతో స్వరాజ్యం ఇచ్చేమనస్సు వారికిలేదని భారతీయులుఅనుమానించక తమసర్వమతస్థులకును, సమ్మతమగువిధానము కనుగొనుటకై మనతెలివినంతయు వినియోగించుటకు మంచి అవకాశము చిక్కిందిరా యను పౌరుషముతో యుద్ధము జరుగుచున్నకాలములోకూడ సర్వసమ్మత రాజ్యాంగనిర్మాణము మగూర్చి ఆలోచించుచుండవచ్చును.

భారతదేశంలో అల్పసంఖ్యాకుల సమస్యవల్లను, సంస్థానాలతో కుదుర్చుకొన్న సంధివల్లను (బ్రిటిషు(ప్రభుత్వమువారికి కొన్నిబాధ్యతలేర్పడినవి- ఆబాధ్యతలను (బ్రిటిషు(ప్రభుత్వమువారెన్నడు వదలుకోజాలరు.

కానిఇపుడు యుద్ధమధ్యములో సాంతము (క్రొత్తరాజ్యాంగ సమస్యవిషయమును ఆలోచించుటకు (బ్రిటిషు(ప్రభుత్వమువారికి అవకాశములేదు కానియుద్ధముముగిసేలోపుగా భారతీయ నాయకులు అన్నిపక్షములభారతీయ(ప్రజలకుకూడ సమ్మతమైన ఒకరాజ్యాంగపు ఏర్పాటును తయారుచేయుటకై ఆలోచనలుసాగించుచుండవచ్చును,

తుదకు విజ్ఞాపకులు ఇపుడు హిట్లరుచేయుచున్న పోరాటములో అతనికిజయముకలుగుచో అన్నిదేశముల స్వాతంత్ర్యము, నాగరికతనశించగలవు- అన్నిదేశములలో భారతదేశముకూడ ఒకటేయగును. కాబట్టిభారతదేశం ఇపుడుయుద్ధములో (బ్రిటనుకుతోడ్పడి. యుద్ధానంతరము శాంతిస్థాపన వ్యవస్థచేయుటలో పాల్గొనవలసినదని భారతీయులను కోరినారు

—

తహశీలుదారుగారికథ

(విలేఖరి)

హైదరాబాదు(దక్కన్)బహమన్ ౨౦

కేశంపేట తహశీలుదారుగారు వాజ్మూలములను మార్చిరను నేరారోపణముగూర్చి ఈరోజున కోర్టుఆఫ్‌వార్డ్సు నాజంగారియెదుట విచారణకువచ్చెను.

వాజ్మూలములను తీసుకొన్నరోజునసే ఆ వాజ్మూలంమిసల్ పోయినదనియు అందుచే దుర్వాంతాలూక్దారుగారిఅనుమతిపొంది, మరల వాజ్మూలములుతీసుకొంటిమనియు. తహశీలుదారుగారి పక్షమునవాదింపబడెను,

వాజ్మూలములుకొత్తగా [illegible] చుటకు వీలుగానున్న [illegible] నిరోధంగా [illegible] పంపవలసినదనివ [illegible] చింతాసాగరము! వృత్తుల్లు [illegible] నంపతుడు [illegible] తేలువరకు [illegible] సందేహము [illegible] మార్గాల గావించి [illegible]

సహాయముచేయవలయును
(ప్రధానన్యాయమూర్తి నారాయణరావు గారి కోరిక

హైదరాబాదు బహమన్ ౨౫

హైదరాబాదురాష్ట్రి హైకోర్టు (ప్రధానన్యాయమూర్తిగా ఇప్పుడుపనిచేయువారికే రెండవయాజ్ఞ వచ్చేపర్యంతరం పనిచేస్తూ ఉండవలసినదని ముఖ్యనిజాం(ప్రభువుగారు ఫర్మానుచ్చియున్నారు.

—

ఆర్థికసభ

హైదరాబాదు బహమన్ ౨౫

౧౦, ౧౧ జనవరితేదీలలో హైదరాబాదు నగర్ బాగ్‌ఆవరణలో మూడవఆర్థిక మహాసభ జరుగును. రాజాధర్మకరణ్ బహద్దురు గారు సభను (ప్రారంభింతురు.

—

పునర్వివాహము

==

సికింద్రాబాదు ౨౦. ౧౨. ౪౦.

యెనిశెట్టి దత్తాత్రేయగుప్తగారిచే స్థాపింపబడి. [illegible] గుప్తగారి కార్యదర్శిత్వమున నడుపబడుచున్న వైశ్యసేవాసమితిలో ది॥19-12-40 తేది గురువారం సాయంకాలం ఘం 6 లకు శికింద్రాబాదు బన్సీలాల్ పేటలో [illegible] దామోదరంగుప్తగారి గృహమునందు [illegible] నారాయణగార్ల అభివందనములతో వైశ్య స్త్రీ పునర్వివాహము వైభవముగా జరిగెను. వివాహానంతరము శ్రీముత దాసుదేవు మొదలియార్ గారున్ను, యస్. శ్యామరావుగారున్ను లాభిశెట్టి లింగన్న గారున్ను, కె బెజవాడ [illegible] గుప్తగారున్ను, (వారిపేరు తెలియదు) నేడుజరిగిన (ప్రౌఢవివాహాశాసన విరుద్ధ(ప్రచారములకు విరుద్ధముచెలియుచ్చుచు వితంతువ్యావహారముల యొక్క ఆవశ్యకత యిప్పుడే తీరలేదని ఉపన్యసించిరి. వివాహానంతరము వధూవరుల నాశీర్వదించుచు అల్పాహారవిం దారగింపజేసిరి వివాహమునకు సుమారు 200ల (ప్రముఖులు విచ్చేసిరి.

ఈ వివాహంలో వరుడు చికోటి వరుసయ్య వధువు సేవాసమితిలోని [illegible]

సేవాసమితిలో యిప్పుడే సప్తవర్షములు [illegible] ఇంకొకరకుసమితియోగమాన్యము [illegible] వివాహములు. జరుగవచ్చును. ఇట్టియానవి [illegible] యెల్లకాలము కష్టనష్టములకోర్చు [illegible] యాతన ననుభవించు వితంతువుల [illegible] సౌఖ్యవంతుల జేయుదురు గాక-

పురం: [illegible]

—

హైదరాబాదు బజారు ధరలు

—

తేది ౨౩-౩-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లుతూకము సరలన్నీ హాలీలే.

బియ్యము	పల్లా ౧కి ధర రూ	అ	పై	
కిచిడీసాంబర్లు	౨౨	౦	౦	
సంబర్లు	౨౨	౦	౦	
ఢిల్లీభోగాలు	౨౧	౦	౦	
రాంసాగర్లు	౧౯	౭	౦	
పానక్రోం	౧౬	౦	౦	నుంచి
	౨౧	౦	౦	వరకు
(కొత్త పాత భేదాన్ని బట్టి)				
అర్కాటీ	౧౯	౦	౦	
సోనామణి	౨౮	౦	౦	
బుడుములు	౧౪	౭	౦	
దేశావరి	౧౫	౭	౦	
గోధుములు	౧౩	౦	౦	
ఒన్సీ	౧౩	౦	౦	
అస్కూరి	౧౭	౦	౦	
పాటీసరా	౧౩	౦	౦	
ఎర్రగోధుములు	౧౨	౫	౦	
జొన్నలు	౯	౪	౦	
తెల్లజొన్నలు	౯	౭	౦	
పచ్చజొన్నలు	౩	౪	౦	
మడేటుజొన్నలు	౩	౭	౦	
పెసలు	౧౨	౦	౦	
కందులు	౭	౦	౦	
మినుములు	౧౦	౭	౦	
శనగలు	౧౨	౦	౦	
సజ్జలు	౩	౭	౦	
కుసుములు	౩	౪	౦	
పప్పు				
పెసరపప్పు	౧౫	౭	౦	
కంది ,,	౧౬	౦	౦	
పెరిశనగ ,,	౧౯	౦	౦	
శనగ ,,	౧౩	౭	౦	
మినప ,,	౧౭	౦	౦	
[illegible] ,,	౧౭	౭	౦	
బెల్లము	౭ ౭	౯ ౭	౦	
ఉప్పు	౧౨	౦	౦	
ఉల్లిగడ్డ	౯	౭	౦	
తెల్లచెరుకు	౧౨ నుంచి	౨౦ వరకు		
చక్కెర మణుగు (౪౦ సే)				
జావా ,, ,,	౧౪	౦	౦	
భొంబాయి ,, ,,	౧౩	౧౪	౦	
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦	
నిజామాబాదు ,, ,,	౧౩	౧౨	౦	
ఎర్రచక్కెర ,, పల్ల	౧౬	౨	౦	
దర్గాచక్కెర ,, (౪౦ సే)	౧౬	౧౨	౦	
ఎల్లిగడ్డ ౧౨సే	౫	౭	౦	
అల్లం ,, ,,	౧	౧౨	౦	
మణుగు ౧౨ సే				
కొబ్బెరనూనె	౪	౭	౦	
కుసుమనూనె ,,	౩	[illegible]	౦	
నువ్వులనూనె ,,	౩	౧౨	౦	
వేరుశెనగనూనె ,,	౨	౧౪	౦	
పుంటినూనె ,,				
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి				
నెయ్యి దిమణుగు ౪౦ సే				
విదరునెయ్యి ,, ,,	౪౨	౦	౦	
తెలంగాణా ,, ,,	౪౦	౦	౦	
వనస్పతి డబ్బా ౧కి ౧౧	౨	౦		
బంగారు తు ౧కి	౫౦	౪	౦	
వెండి ౧౦౦ తు	౬౭	౧౨	౦	
తు ౧కి	౦	౧౧	౨	
సవరిన్ ౧కి కల్దారు రూ	౨౭	౭	౦	
మారకం				
హాలీకి కల్దార్లు	౧౬	౧౩	౦	
కల్దారుకు హాలీలు	౧౫	౧౨	౦	
అమురాలు బస్తా	౧౧	౪	౦	
వేరుశెనగ	౭	౪	౦	
బుడ్డలు పల్లా ౧కి	౭	౪	౦	
పప్పు పల్లా౧కి	౧౨	౦	౧	

గమనిక: —

ధరలు పైనెలంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకాజాలరు,ఈ. నగరాలలో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని గొప్పవర్తకులు తమదుకాణముల(ప్రకటనలు మా పత్రికలో వేసికొనినవారి వ్యాపారానికి మంచి(ప్రచారము కలుగును.

కౌలుదార్ల శాసనము

ఒనరాష్ట్రంలో రానున్నది

హైదరాబాదు (దక్కను) బహిమన్ ౨౭ — ప్రభుత్వప్రకటనశాఖ వారీక్రింది విషయమును ప్రకటనార్థమంపియున్నారు,

కౌలుదార్లస్థితిగతులనుగురించి విచారించుటకు ప్రభుత్వమువారొకసమితిని ౧౩౪౭ ఫసలీలో ఏర్పాటుచేసియుండిరి వారుతమవిచారణనుచేసి నివేదికనుసమర్పించుకొన్నారు, ఈసమితివారు ౭౫ గ్రామాలలో విచారణలుచేసినారు ఇప్పుడుండు మాల్గుజారీ శాసనములో శిక్మీదారులు కౌలుఇచ్చునంతకాలము వారిపట్టాదారులు వెళ్ళగొట్టజాలరు. కానిఆదేసౌకర్యము ఆసామీశిక్మీలకులేదని ఈసమితి తెలిపినది

ఈసమితి ఒకచిత్తుశాసనము సిద్ధముచేసి మొన్నటిశాసనసభకంపినది ఈచిత్తుశాసనము సెలెక్టుకమిటీ (ప్రత్యేకసమితి)కి అవసరమగు సవరణలు సూచనలుచేయుటకు పంపబడినది ఈశాసనములో ఈక్రిందిసౌకర్యాలేర్పాటుచేసినారు, వ్యవసాయపుకౌలుదార్లకు సరియగురక్షణఇవ్వబడినది, ఇప్పుడువారికుండేకష్టాలు తొలగింపబడును ఈశాసనము ఖాల్సాసున్న గైరుఖాల్సాకున్ను (ఇందు సర్ఫేఖాసుకూడాచేరింది) వర్తించును.

౬ సంవత్సరాలులేక అంతకంటే ఎక్కువకాలంనుండి కౌలుపైసేద్యముచేసే ఆసామీ శిక్మీలందరును వారుఎంతవరకైతే సక్రమంగా సక్ర్మమైనకౌలు గుత్తానుదాఖల్ చేసుకుంటూ ఉందురో అంతవరకు వారినివెళ్ళగొట్టుటకు పట్టాదారుకు అధికారంఉండదు పట్టాదారు సొంతముగా వ్యవసాయంచేస్తానంటె లేకవ్యవసాయమునకు సంబంధించనిఉపయోగానికి ఆభూమిని వినియోగించినట్లయితేమాత్రమేఅతనికౌలువిడిపించడమగును. కౌలు మొత్తంసవ్యమైనదాకావాలనే వివాదం ఆసామీశిక్మీకిన్ని పట్టేదారుకున్ను ఏర్పడితే దానితీర్పుతహసీల్దారుచేయుగలడు దానిపైన మురాఫాచేసుకోవచ్చును పట్టాదారు తానే స్వయంగా వ్యవసాయంచేసుకొనదానికి సిద్ధపడితే కౌలుదారుకు ఒకసంవత్సరం నోటీసు ఇవ్వవలెను, వాడేమైనాభూమిని వృద్ధిచేసియుండినట్లయితే, దానిప్రతిఫలం కట్టియివ్వవలెను కరువుకాలము దుర్భిక్షకాలమువచ్చినప్పుడు సర్కారువారు పన్నుల మాఫీలిచ్చినప్పుడు ఆదేమేరకు కౌలుగుత్తాలలోను మినహాయింపు యివ్వింపబడును శాసనానంతరం ఈకౌలు పద్ధతిలో మార్పుకలుగును. ఏకౌలుగాని ౧౦కంటే తక్కువకాలానికి ఇయ్యగూడదు సర్కారువారికే కొన్ని ప్రత్యేకభాగాలలో అనగా చెంచు, కోయ, గోండు, హరిజనులు, ఇట్టివారుండుచోట కౌలుమొత్తాలను నిర్ణయింతురు పట్టాదారులు ఆసామీశిక్మీలకు గుత్తారసీదులియ్యవలెను ఇయ్యకుంటే ౧౦౦రూ॥ వరకు జుర్మానా (అపరాధం విధించబడును, కౌలుమొత్తాన్ని మించి యితరపన్నులను (సెస్సులను) ఆసామీశిక్మీలపై మోపనవారికి ౧౦౦౦రూ॥ వరకు అపరాధం విధించబడును జాగీర్దారుల తామే స్వంతానికిగాను తమజాగీరులోనే పట్టాభూమిని ప్రత్యేకించుకొనుట హక్కులిగలిగియున్నారాలేదా, సేరిలేక ఖారిజాఖాతా లేక బంజర్ కొనట్టి భూమిని వారు పట్టాపై ఉంచుకోనవచ్చునా అనువిషయములో విచారణచేయవలెనని సమితి అభిప్రాయమిచ్చినది బందోబస్తుకాని జాగీర్లలో తక్షణమే సర్వేకావలెనని రైతులందరికిని భూముల పట్టాలివ్వవలెనన్ని జాగీర్దారులు స్వయంగా వ్యవసాయంచేసేవారైనవారికిన్ని పట్టాఇయ్యవలెనన్ని కమిటీవారు సూచించియున్నారు

పుష్టికర ఆహారములేక కృశించుట

ఇట్లుండియు ఏ ఆహారము భుజించుటలేదు, జ్వరపీడితులను తిరిగి శక్తిని చేకూర్చుటెట్లు? జ్వరవు విషము దేహమంతటను వ్యాపించి నరస్నాయువులను బలహీనముగాజేసి, జీర్ణశక్తిని తగ్గించును అందువల్ల ఆహారపుమాట ఎత్తిన అసహ్యపడును, తీసుకొన్న ఆహారము వాంతియగును ఇటువంటి స్థితిలో తగుఆహారము లేకపోయిన రోగులు శక్తిని సంపాదించలేరు

హార్లిక్సు ఇట్టి అహారమని డాక్టర్లు కనిపెట్టినారు ఇది ప్రాణాధారమైనది జీర్ణశక్తికి ఎలాటి లోపము కలుగజేయదు, సులభముగా జీర్ణమై సకలావయవములకు శక్తినిచ్చి, నూతన స్నాయువులను వృద్ధిపరచి స్వల్పకాలములో ఆరోగ్యము చేకూర్చును వారు ప్రశంసటకు హార్లిక్సే కారణమని చెప్పవచ్చును ఇందునిగాను పెద్ద ఆస్పత్రులలో జ్వరబాధితులకు హార్లిక్సు ఇచ్చు ఏర్పాటుచేసినారు

సావర్కారుగారికి సన్మానము

దక్షిణమధురలో జరిగిన అఖిలభారత హిందూమహాసభాధ్యక్షులైన సావర్కారుగారికి ౫౦౧ ప్రతినిధులునుకల స్పెషల్ రైలుబండి హైదరాబాదు రాత్రియుసుగాహావృము మార్గమున స్టేషనులో ఆగినసంబరుసాను ౧౦ నిముసాలు ఆగెను అచ్చటిహిందూప్రజామండలి శాఖవారు వారికిగొప్ప స్వాగతమిచ్చిరి ౫ నిముసాలపాటు శ్రీసావర్కారుగారు వచ్చినవారికి ఉపన్యసించి ఉపదేశించిరి

హెచ్చరిక! మోసపోకుడు

కాంగ్రెసుసత్యాగ్రహము

కలకత్తాలో అఖిలభారత ట్రేడుయూనియను పూర్వపుఅధ్యక్షుడు డా॥ సురేశచంద్ర దేవర్జిగారు విల్లింగ్డన్ స్క్వేరువద్ద యుద్ధప్రతికూల కేకలు వేయుచు డిసెంబరు ౨౧వ తేదీ ౫వ మారు సత్యాగ్రహం చేసిరి.

ఉపాయు అసెంబ్లీ నియోజకవర్గ సభ్యుడగు శ్రీ బెలిరాం దాస్ గారు రాంపూరులో సత్యాగ్రహంచేసినందుకై ౬ నెలల విడీఖైదు విధింపబడిరి.

డిసెంబరు ౨౫వ తేదీన హోషియార్పూరులో సత్యాగ్రహం చేయుచున్నట్లు తెలిపిన ఏ.ఐ.సి.సి. సభ్యుడును హోషియార్పూరు జిల్లాబోర్డు కాంగ్రెసు పార్టీనాయకుడగు శ్రీ చౌదరీ అమార్సింగుగారు ౨౧వ తేదీ మధ్యాహ్నము అరెస్టు చేయబడిరి.

౨౨వ తేది సత్యాగ్రహముచేసినందుకు అరెస్టు అయిన ఒరిస్సా పభుత్వపు పూర్వ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జగన్నాథ్ మిశ్రాగారికి పూరీజిల్లా మేజిస్ట్రీటుచే నేడు ఒక సంవత్సరం కఠినశిక్ష, రూ ౨౦౦ జుర్మానా విధింపబడెను. శ్రీ మిశ్రాగారికి "బి" క్లాసు యివ్వబడెను.

౨౧వ తేది బార్పేటలో సత్యాగ్రహంచేసి అరెస్టు అయిన శ్రీ ఘనశ్యామదాస్ కవిరాజ్, యం.యల్.ఏ గారికి ఒకనెలవిడీఖైదు, రూ ౧౦౦ జుర్మానా, దానిని చెల్లించనియెడల మరిరెండు నెలలశిక్ష విధింపబడెను. "బి" క్లాసు శిఫార్సు చేయబడెను.

ఇదేరోజు శ్రీ కామేశ్వర్ దాస్ యం.యల్.ఏ. గారు (బార్పేట మాధవకాలేజి గౌరవప్రిన్సిపాలు) యుద్ధప్రతికూలకేకలు వేసి సత్యాగ్రహం చేసినందుకు అరెస్టుచేయబడి 3 నెలల విడీఖైదు, రూ ౧౫౦ జుర్మానా, దానిని చెల్లించనియెడల మరొక నెలశిక్ష విధింపబడిరి.

శ్రీ చౌదరిభీమసేన్ యం.యల్.ఏ గారు (హరిజన్) అర్నియాయను గ్రామంలో సత్యాగ్రహంచేసినందుకు అరెస్టు చేయబడిరి.

సత్యాగ్రహంనిమిత్తం పోయిననెల ఒకసంవత్సరం శిక్షవిధింపబడిన డా॥ ఆర్.యస్. దాతారుగారు ౨౧వ తేది ఏలాటిషరతులేక గరఠోటా జైలునుండి వదలబడిరి. ఆయనతల్లి గతించిన కారణమున వారు పెరోలుమీద వదలబడిరి. డా॥ దాతారుగారు తిరిగి జనవరి ౧వ తేదీని జైలు అధికారులవద్ద హాజరు కావలెను.

మదరాసు రాష్ట్రములో తంజావూరు పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ కె. నటరాజన్ యం.యల్.సి.గారికి ౬ నెలలవిడీఖైదు, రూ ౫౦౦ జుర్మానా దానిని చెల్లించనియెడల మరిమూడు నెలలశిక్ష విధింపబడెను. (బి)తరగతి శిఫార్సు చేయబడెను.

డిసెంబరు ౨౨వ తది మహారాష్ట్ర కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ ఆర్.యస్. రుయికరు గారికి ౬ నెలలకఠినశిక్ష విధింపబడెను.

మల్కాపూరు కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ ఓంకారదాసుగారికి ౬ నెలల కఠినశిక్ష విధింపబడెను.

చెటుల్ వాసి శ్రీ దీప్ చందుగోతి యం.ఎల్.ఏ.గారికికోర్టులేచువరకు కఠినశిక్ష, రూ ౫౦౦ జుర్మానా విధింపబడెను-వారు జుర్మానా చెల్లింప నిరాకరించిరి.

శ్రీ చౌదరిశంకరలాల్జి యం.యల్.ఏ.గారికి ౮ నెలలకఠినశిక్ష. యం.యల్. బాక్లివాల్ యం.యల్.ఏ.గారికి ౬ నెలల కఠినశిక్ష విధింపబడెను.

శ్రీ హెచ్ ఆర్. కేదార్ యం.యల్.ఏ. (నాగపూర్)గారికి ౬ నెలలకఠినశిక్ష, రూ ౫౦౦ జుర్మానా, దానిని చెల్లించనియెడల మరిఒకనెల శిక్ష విధింపబడెను.

శ్రీ కన్హయాలాలు యం.యల్.ఏ గారు సత్యాగ్రహంచేయకపూర్వమే అరెస్టుచేయబడి ౬ నెలలవిడీఖైదు, రూ ౩౦౦ జుర్మానా దానిని చెల్లించనియెడల మరిరెండునెలలు శిక్ష అనుభవింప విధింపబడిరి.

మార్వాడ్ గ్రామంలో సత్యాగ్రహము చేసినందుకు అరెస్టుచేయబడిన శ్రీగంగారాం ప్రధాన్ యం.యల్.ఏ.గారికి ౬ నెలలవిడీఖైదు యివ్వబడెను.

అమరావతి మునిసిపలుసభ్యుడు శ్రీ వాసుదేవ లాలుజేయిన, శ్రీ ఆర్. బిల్వాలే నునుగార్లకు డిసెంబరు ౨౨వ తేది కోర్టుముగిసేవరకుశిక్ష, మొదటివారికి రూ ౩౦౦, రెండవవారికి రూ ౧౦౦ జుర్మానాను విధింపబడెను.

గతవారం రెండేండ్లు ౯ నెలలు శిక్ష విధింపబడిన శ్రీ దేవరాజసేఠి యం.యల్.ఏ. గారు అతనిసోదరుడు చనిపోయినకారణమున ౧౦రోజులకు జెయిలునుండి విడుదలచేయబడిరి.

పంజాబు సత్యాగ్రహులకు అనుమతి

పంజాబులో యీ క్రిందివారు సత్యాగ్రహం చేయుటకు గాంధీజి అనుమతించినట్లు తెలుస్తున్నది. శ్రీ యల్. హనుమలాలు యం.యల్.ఏ. (సెంట్రల్) శ్రీ యల్ భీమసేన్, సచ్చార్ యం.యల్.ఏ. పండిత శ్రీరామశర్మ యం.యల్.ఏ. శ్రీచంద్రశర్మ పంజాబుకాంగ్రెసుకమిటీ అర్థికకార్యదర్శి, భారతసేవాసంఘసభ్యుడు శ్రీ యల్. అచింత్రామ్ ఏ.ఐ.సి.సి. సభ్యుడు అబ్దుల్ గని గార్లు. వీరు జనవరి ౧వ తేదినుండి ౧౦ తేదిమధ్య సత్యాగ్రహం చేయుదురు.

అహ్రారుల సత్యాగ్రహం

లాహోరు, డిసెంబరు ౨౮

మజ్లిస్అహ్రార్ నియంతగా జి. మహమ్మద్ హుసేన్ గారు గతశుక్రవారం బాద్షాహీమసీదులో ఉపన్యాసంతో సత్యాగ్రహం చేసినందుకు లాహోరునగరమేజిస్ట్రేటు దేశరక్షణ నిబంధనల క్రింద మూడేండ్ల కఠినశిక్షవిధించిరి.

మహాకోసల రెండవజట్టుసత్యాగ్రహులు

మహాకోసలరాష్ట్రకాంగ్రెసు సంఘాధ్యక్షులు రఘునాథసింగు శుకేదారుగారు గాంధిమహాత్మునిచూచి రెండవసత్యాగ్రహజట్టు జాబితా ౨౨౨ పేర్లకు ఆమోదమును బడసివచ్చిరి. సత్యాగ్రహం చేయదలచినవారు సరాసరి గాంధిగారికి అనుమతికొరకైవ్రాయక రాష్ట్రసంఘంద్వారా దరఖాస్తులుపెట్టవలెనని గాంధిగారు తెలిపినట్లు ప్రకటించిరి.

స్థానికసంస్థలలో సభ్యులందరు ౧౫ తేదీలోగా సత్యాగ్రహ ప్రమాణముల యందు సంతకం చేయవలెను లేదా రాజీనామా నివ్వవలెనని మహారాష్ట్రకాంగ్రెసుసంఘమువారు శాసించిరి.

భారతదేశ రక్షణ నిబంధనల క్రింద చర్యలు

క్రొత్తఢిల్లీ జిల్లా అడిషనలు మేజిస్ట్రేటు డిసెంబరు ౨౧వ తేదిన ముగ్గురు అహ్రారువాలంటీర్లకు దేశరక్షణ నిబంధనలక్రింద చెరి ౨యేండ్లు కఠినశిక్ష విధించెను.

బీహారు సరిహద్దులో నుండరాదని పోయిన మార్చిలో ఆజ్ఞాపింపబడిన కార్మిక నాయకుడు యస్.బి. సేనుగారు ౨౧వ తేది అధికారులకు తెలిపి ఉత్తరువు నుల్లంఘించినందుకు చిట్టగాంగులో అరెస్టు చేయబడిరి. జనవరి ౨వ తేది వరకు రిమాండులో నుంచబడిరి.

కాశీవిద్యాపీఠం విద్యార్థులిద్దరికి చెరిఒక సంవత్సరం కఠినశిక్షయును, పత్రికా శాసనం నిబంధనక్రింద ౬ నెలల కఠినశిక్షయును, డిసెంబరు ౨౨వ తేది విధింపబడెను ఈవిద్యార్థులు ఆక్షేపణీయమైన ప్రకటనలను గోడలపై అతికించిరి.

ఆక్షేపణీయమగు వాఙ్మయం తనవద్ద ఉంచుకొనియుండెనను నేరమునకై జాల్నాలో శ్రీ సునీలకుమార్ రాయి ఆను మెట్రిక్యులేషను విద్యార్థికి దేశరక్షణనిబంధనలక్రింద ౬ నెలల కఠినశిక్ష విధింపబడెను.

డిసెంబరు ౨౨వ తేదీని అరెస్టుచేయబడ్డ నాగపూరు ఫార్వర్డుబ్లాకు అధ్యక్షుడు నాగపూరు టెక్స్టైలు యూనియను అధ్యక్షుడునగు శ్రీ ఆర్.యస్. రుయికరు గారు నాగపూరులో డిసెంబరు౩వ తేదీని యిచ్చిన ఉపన్యాసము ఆక్షేపణీయమని ౬ నెలలకఠినశిక్ష విధించిరి.

పంజాబు రాష్ట్రంలో సింధ్ కాంగ్రెసు నర్కారు శ్రీ సిద్దురామగారు ఆక్షేపణీయమగు ప్రసంగంచేసినందుకు ౯ నెలల కఠినశిక్ష విధింపబడెను.

చీనా సేనాధిపతికి రవీంద్రుని సందేశము

శాంతినికేతనము, డిసెంబరు ౨౧

"చీనాత్వరలో జయము గాంచును. స్వాతంత్ర్యప్రయత్నమునందు ఇండియా, చీనాదేశములు రెండుచేతులుకలిపి, నేడుప్రపంచములో చాల భాగమును ఆవేశించియున్న రాక్షసత్వమును నిర్మూలించుగాకయని కోరుచున్నాను." అని చీనా సర్వసేనాధికారియగు మార్షల్ చియాంగికేషేకు గారికి శ్రీరవీంద్రనాథ ఠాకూరు గారు ఒకలేఖ వ్రాయుచున్నారు. గతవారము శ్రీ టాయ్ చీటాగారు చీనా వెళ్ళినపుడు రవీంద్రుడు ఈ పుత్తరమును అయనచేతికిచ్చెను. ఉత్తరములో ఈ క్రింది విషయములు కలవు:—

"పరోపారాజ్యములవారు ఆయుధ బలములను పెంచుకొనుచు, వాటితో నొండొరులనుచంపుకొనుచు విజ్ఞానమును, మానవత్వమును మళిచేయుచున్నారు ఆసియాఖండములోగూడ సామ్రాజ్యకాంక్షచే కొన్నిరాజ్యాలవారు అభివృద్ధియనుపేర ఈపద్ధతినే అవలంబించుచున్నారు. శాస్త్రజ్ఞానమును మానవకోటి కల్యాణమునకును, నాగరికతాభివృద్ధికిని ఉపయోగింపజాలకపోవుటచేత ఆసియాఖండమునందలి చాలదేశములలో మనము తనపూర్వఘనతను రక్షించుకొనజాలకున్నాము. ఒక్క-చీనామాత్రమే ఈ అనర్థదాయకమగుపద్ధతినవలంబింపకున్నది. సనాతనమగు నాగరికతరక్షణకై నవీనయంత్రపరికరము లెట్లువినియోగపడునో చీనా చూపుచు ప్రపంచమునకు మార్గదర్శకము గానున్నది. శాస్త్రజ్ఞానమును మానవకోటిఅభివృద్ధికి వినియోగించు సిద్ధాంతమును అమలుపరచి చీనా భారతదేశపుపునర్నిర్మాణమునకుగూడ తోడ్పడగలదు.

శాస్త్రజ్ఞానమునకును మానవాభివృద్ధికినికలిగిన సంఘర్షణమును యెట్లుతప్పింపవీలగునో మీరు వివిధజాతీయ పునర్నిర్మాణ కార్యక్రమములందు చూపగలుగుదురు."

ఆత్మహత్య వద్దు

భగవంతునిపై విశ్వాసముతో, ... ము, సోడాక్, ... చక్రవర్తి ... రం దినములలో వ్యాధులు ... చింతాసాగరము హృదయమును ... సంపతును ... సర్వవ్యాధులు ... సందేశము ... తెను. ... గవించి రాణిసాకంపతో, ... తో, సహాయము చేయవలయును

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశము

అనేక రైతుసమస్యలు, జాగీరులసమస్యలు తీర్మానింపబడుట

పన్ను వసూలైనచోట్ల మాఫీ మేరకు ముజరాకోరుట

ఆంధ్రమహాసభ స్థాయిసంఘకార్యదర్శి ఆజ్ఞానుసారం "అఫీసుక్లార్కు" గారుమాకిట్లువ్రాయు చున్నారు

తేది ౧౭ బహామన్ ౧౩౫౦ ఫస్లినాడు రెం డుగంటలకు శ్రీకొండా వేంకటరంగా రెడ్డి గారి భవనము "శ్రీసదనము"నందు స్థాయిసంఘసమావేశముజరిగినది ఈసమావేశములో వివిధజిల్లాలనుండి ౧౫ గురు సభ్యులును, ప్రత్యేకాహ్వానముపైన సభ్యులుకాని శ్రీయుతపర్వారంగా రావుగారును శ్రీయుత డి-రామారెడ్డి గారును ఏతెంచియుండిరి

విచ్చేసినసభ్యులు శ్రీయుత మందుముల రామచంద్రరావుగారు, శ్రీయుత వెంకటనారాయణరెడ్డిగారు, శ్రీయుత చిక్కెపల్లి రామచంద్రరావుగారు, శ్రీయుత పి-శ్రీనివాసరెడ్డిగారు, శ్రీయుత మిట్టాలక్ష్మీనరస్యయ్యగారు, శ్రీయుత యం-నారాయణరెడ్డిగారు, శ్రీయుత కే-వెంకటరామారావుగారు, శ్రీయుత బద్దంఎల్లారెడ్డిగారు శ్రీయుత వట్టికోట అళ్వారుస్వామిగారు, శ్రీయుతజి-రామారెడ్డిగారు, శ్రీయుత వెంకటరాజేశ్వరజ్యోషిగారు, శ్రీయుత పి హన్మంతరావుగారు, శ్రీయుత పోల్కంపల్లి వెంకటరామారావుగారు, శ్రీయుత మాదిరాజురామకోటీశ్వరరావుగారు శ్రీయుత కొదుమూరు వెంకటరామారావుగారు, శ్రీయుత రావినారాయణరెడ్డిగారు, శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారు, శ్రీయుత నందిగామదత్తాత్రేయరావుగారు, శ్రీయుత జి-నారసిహ్మారెడ్డిగారు

అధ్యక్షులవారు మహాసభానంతరంజరిగిన అంధోద్యమపనులను క్లుప్తముగా తెలుపుచు కార్యదర్శిగారిని కార్యక్రమముసాగించుటకోరి కార్యదర్శిగారు గతసభాచర్యలను చదివివినిపించిరి పిదప ఈక్రిందితీర్మానములు ప్రవేశపెట్టబడినవి

౧౩౪౭ ఫ లో శాశ్వతముగా ధారాలతగ్గింపుకై ఒకకమిటీనియమించు ప్రకటనగావింపబడెను ఆకమిటీలో ప్రజాప్రతినిధులు, అనధికారసభ్యులులేనందున మల్కాపురం మహాసభలో ప్రజాప్రతినిధులనుచేర్చి ప్రజాభిప్రాయము సరిగా గ్రహింపవలెనని తీర్మానింపబడెను కాని అటు ఉజరుపక కొందరు వ్యక్తులవద్దికి [illegible] వలెపంపి, అభిప్రాయములుగైకొనుచున్నట్లు తెలిసినది తెలంగానా రైతులతరపున వరుసగా ధారాలతగ్గింపుకై ప్రయత్నించుచున్న ఆంధ్రమహాసభ ఈసందర్భమున మాకిభావముపహించిన తనవిధ్యుక్తధర్మమునువదిలినదని తలంచబడును. అందుచేతధారాలతగ్గింపువిషయమై ప్రస్తుతమొక మెమొరాండము (విజ్ఞప్తి) సిద్ధపరచి మాలశాఖా కార్యదర్శిగారికి పంపవలెనని ఈసభవారు కోరుచున్నారు

వ్యవసాయకులగు బీదరైతులభూములు ఇతర వర్గములవారి హస్తగతముకాకూడదను ఉద్దేశ్యముతో అమలులో పెట్టబడినభూమిఅన్యాక్రాంత చట్టముయొక్క ముఖ్యోద్దేశ్యమునకు ఈసభవారు మనఃపూర్వకస్వాగతమిచ్చుచున్నారు కాని ఆచట్టముక్రింద నిర్ణయింపబడిన సంరక్షణవర్గీకరణము ఈయుద్దేశ్యముయొక్క మూలతత్వమునకు విరుద్ధముగానున్నది కులతత్వముల పైనను, మతముల పైనను, ఈసంరక్షితవర్గముల నిర్ణయముఆధారపడియున్నది సంరక్షితవర్గములోలేని ఒకకులము వారు తమమతమునుమార్చుకొని సంరక్షితవర్గములోచేరినచో అంతవరకుఅన్యముంచని ఈభూమిఅన్యాక్రాంతిచట్టము తక్షణమే అన్యముంచి లాభముపొందు అవకాశమేర్పరచుచున్నది. నిర్ణయింపబడ్డ సంరక్షితవర్గములు కులతత్వములపై ఆధారపడియున్నందున లోపభూయిష్టమైయున్నవి. కావున ఈలోపములనుతొలగించికులములనుపాటించక ఏకులమువారైననుసరే వ్యవసాయమును ముఖ్యవృత్తిగా నేర్పరచుకొన్నవారందరిని సంరక్షితవర్గముగా నిర్ణయించవలెనని ఈసభవారు ప్రభుత్వమువారిని వేడుకొనుచున్నారు

రాష్ట్రములో మూడవభాగమైన జాగీరులు, సంస్థానములలోని ప్రజలసౌకర్యార్థమును, సుఖజీవితమును, దృష్టియందుంచుకొని పరిపాలనావిధానము ఒకేవిధముగ నుండుట అవసరమని జాగీరుపరిపాలనాశాసనము గావింపవలెనని వరుసగా ఆంధ్రమహాసభలో తీర్మానింపబడెను ౫వ ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీకొండా వేంకటరంగారెడ్డి గారిచే ఈలాటి చిత్తుశాసనము ప్రవేశపెట్టబడెను, కాని అనుమతిలభించనందున చర్చకురాక ఆగిపోయినది. ఇంతవరకు జాగీరు పరిపాలనా శాసనము లేనందున ఈ ఇలాకాప్రజలు దారుణ కష్టములు అనుభవించుచు భీభత్సస్థితిలో నున్నారు వెంటనే శ్రీరంగారెడ్డిగారు ప్రవేశపెట్టియుండిన జాగీరు పరిపాలనాశాసనమును అంగీకరించవలెనని ఈసభవారు ప్రభుత్వమును మరలమరల కోరుచున్నారు

ఓరుగల్లునందలసంఘము క్రమపద్ధతిన ఎన్నికవిధానముపైన ఏర్పడనందున ౧౩౪౭ఫ లో జరిగిన స్థాయిసంఘసభచే ఉపనియమము ననుసరించి ఏర్పడిన ఉపసంఘము జిల్లాసంఘముగ పనిచేయుచుండెను ౧౩౪౯ఫస్లి అర్దిబెహష్ఠ (౧౫)వతేదిన వెంకటాపూర్మసాలెంలో సమావేశమైన మండలమహాసభలో జిల్లాసంఘము క్రమవిధానము ఏర్పడినది క్రమపద్ధతిని ఏర్పడిన జిల్లాసంఘము స్థాయిసంఘముతో జతపరచవలెనని కోరినందున గతస్థాయిసంఘముచే నియామకమైన ఉపసంఘమును రద్దుపరచుచు మండల మహాసభలో ఏర్పడ్డ జిల్లాసంఘమును స్థాయిసంఘముతో జతిపరచుటకు ఈ సభవారు అనుమతించుచున్నారు

వరంగలు మెదకుసూబాలోని మున్సఫీ జిల్లా కోర్టులకు వ్యాజ్యములు విస్తారముగ లేనందున దీవానీఅధికారములు హెచ్చించి మున్సఫీకి రెండువేలవరకు, జిల్లా న్యాయస్థానములకు (౨౦) వేలవరకును అధికారములు యివ్వబడెను కాని మహారాష్ట్ర సూబాలలోని క్రిందికోర్టులలో పని విస్తారముగనున్నందున ఈ అధికారములు సంక్రమింపజేయ లేదు అయినను రాయచూరుజిల్లాలోనున్న అలంపూరుతాలూకా మున్సఫీకిగూడ తెలంగానా మున్సఫీస్థితియున్నందున (౨) వేలవరకు ప్రత్యేకాధికారములు యివ్వబడినవి గుల్బర్గాలోనున్న కొడంగలు మున్సఫీలోకూడ కార్యబాహుళ్యములేక అలంపూరుతాలూకా మున్సఫీస్థితినెయున్నది కొడంగలు మున్సఫీకికూడ (౨) వేలవరకు అధికారములుయిచ్చిన రైతులకు వ్యవహారీకులకు, చిన్నచిన్న వ్యవహారాలకు గుల్బర్గాజిల్లా కేంద్రమునకు రాకపోకల వ్యయప్రయాసలు తగ్గునని తెలుపుచు కొడంగలు మున్సఫీకోర్టునకూడ (౨)వేల అధికారములు యివ్వవలెనని ఈసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు

పాతేరు, వైరా ప్రాజెక్టులక్రింద తరీభూములు క్రొత్తభూములు కనుక రైతులు ఎక్కువ వ్యయప్రయాసములకులోనై భారమువహించవలసివచ్చినందుకు ఆభూములపైన ఏర్పాటుచేయబడిన ధారాలు అధికముగానేయున్నవి ఇవేమానేరు, వైరానదుల ఆధారమున బ్రిటిషులో నీవ్యమగు భూములధారాలు చాలాతక్కువగా నున్నవి, కనుక వైరా పాతేరు ప్రాజెక్టు భూములపైన ఎక్కువలోఎక్కువ యెకరాకు (౫) రూపాయిల చొప్పున ధారా నిర్ణయించవలెననియు లేదా బ్రిటిషులో ఈ జలాధారములక్రింద భూముల తోపాటు ధారాలు ఉంచవలెననియును ఈసభవారు దొంతరమువారిని కోరుచున్నారు

ఈప్రాజెక్టుక్రింద చిన్నకాలువలు త్రవ్వించినందుకు రైతులు యకరంకురు౩౦ వేసుగయివ్వవలసివస్తున్నది. నీటిసప్లయి చేసినందుకు తరీధారాలు యిచ్చుచునేయున్నారు. నీటిసప్లయి లేనిది న్యాయతఃధారాలు వసూలు చేయకూడదు పిల్లకాలువలు అయినసరే, పెద్దకాలువలు అయినసరే త్రవ్వించి రైతులకు నీరుఅందచేయుట ప్రభుత్వమువారివిధి చీటికిమాటికి పన్నులువిధించుట న్యాయవిరుద్ధమనియు, రైతుకు కష్టదాయకమనియు మద్రాసు రాష్ట్రములో కృష్ణానుండి ఇపుడిపుడే చల్లపల్లిస్టేటుపైనను, గుంటూరుపైనను, త్రవ్వించి సుమారు ఒకలక్షయకరాల సేద్యముచేయబడినది కాని ఈ త్రవ్వించిన పెద్దకాలువలకుకాని, పిల్లకాలువలకుకాని ప్రత్యేక పన్నులు వసూలుచేయుటలేదు ఇదేవిధముగ ఈప్రాజెక్టుక్రింది ఈపిల్లకాలువలు త్రవ్వించే పనులు తీసికొనవలెనని ఈసభవారు ప్రభుత్వమువారిని వేడుకొనుచున్నారు.

ప్రస్తుతము మనరాష్ట్రములో జనగణనము ఆరంభమైనది అందుకు అవసరమగు పట్టికలన్నియు ఉర్దూభాషలో సిద్ధపరచబడినవి అందువలన అచరణలో ఎన్నియో చిక్కులు [illegible] చున్నవి కావున ఆంధ్రభూభాగమందు ఆంధ్రభాషలో పట్టికలుసిద్ధముచేసి వెంటనే [illegible] ని ప్రభుత్వమును ఈసభవారు [illegible] న్నారు

ఈసంవత్సరము జేరుబావులీమాఫీ యిలాకాలలోను నైరుఖాల్సా యి[illegible] య్యవలయునని ప్రభుత్వపు ఆజ్ఞఅలియుచున్నది కాని అనేకనైరుఖాల్సా ఖాలలో ఆజ్ఞలు జారీఅగువరకే ఆబీలుఅయ్యి మాఫీఅమలుజరుగలేదు కనుక వసూలుఅయిన ప్రాంతాలలో ప్రభుత్వము ప్రకారము ముజ్రాయిప్పించు ఏర్పాటుచేయవలెనని ఈసభవారు ప్రభుత్వమువారిని కోరుచున్నా[రు]

రు ఒకరీయు ఖాల్సావలెనే మొత్తము జమాబందీరకంపైన మాఫీలుయిమ్మన్నట్లు అట్లు యివ్వవలయునియు ప్రార్థించుచున్నారు.

ఇతర రాష్ట్రములలో ప్రాజెక్టులు, చెరువులు కుంటలనీటివసతులక్రింద భూముల సేద్యము చేయుచున్న రైతులకంటె మన తెలంగాణములో నిర్మింపబడిన ముఖ్య ప్రాజెక్టులు అనగా నైజాం, పాలేరు, నిజాంసాగరు ప్రాజెక్టుల రైతులు ఘోషించుచున్నారు. కోర్టులో కేసు ఈప్రాజెక్టుల రైతులు అధికముగా శిస్తు కట్టు చున్నారు, దీనిమూలకారణము లెవ్వి? రైతులయొక్క అసమర్థతవా? లేక పన్నులనిర్ణయవిధానములో పక్షపాతయిష్టముగనున్న దా లేక భూమిఖాగాణికి యోగ్యమైనదికాదా? వీటిని తెలిసికొని విచారించి ప్రభుత్వమునకు ఒకనివేదిక సంపాదించేసినచో తెలుసునని ఈ విచారణసలుపుటకు స్థాపించబడిన ... మున ఈ క్రిందిసభ్యులతో కూడిన డిసెంబరు ౨౯ని తేదీ వారునియమించుచున్నారు.

త్యాగ్రహంచేయునిమ్మందుముల వర్సింగరావుగారు ... రామకోటేశ్వర ... పార్టీనాయకుడను ... రావుగారు ... తేది మధ్యాహ్నము రావి నారాయణరెడ్డిగారు

అంతేది సత్యాలతోబాటు తాలూకాసంఘము అయిన ఒరిస్సా ప్రకటన స్థాపనలోకివచ్చుచున్నవి. ఈ కార్యదక్ష ప్రిన్సిపల్ సంబంధము ఏవిధముగనుండి మేజిస్ట్రేటుకు ...

వలయునో తాత్కాలికముగ ఈ క్రిందివిధానము ఈ సభవారునిర్ణయించుచున్నారు.

౧. పట్టీసంఘము, గ్రామసంఘములు తాలూకాసంఘయాజమాన్యమున, తాలూకాసంఘములు, పట్టణసంఘములు, జిల్లాసంఘయాజమాన్యమున అంధ్రోద్యమపనులను నెరవేర్చును.

౨. పట్టీసంఘము, గ్రామసంఘము, పట్టణసంఘములో చేరిన ప్రాథమికసభ్యులు తాలూకాసంఘమునకు జిల్లాసంఘమునకు, ఆంధ్రమహాసభకు సభ్యులుగా నెంచబడుదురు—

౩. ప్రతిసభ్యుడు చెల్లించేవార్షికరుసుము నాలుగణాలనుండి రెండుఅణాలు. పట్టీసంఘమునకు ఒకఅణా తాలూకాసంఘమునకు మిగిలినఅణా జిల్లాసంఘమునకుచెందును. ఉపనియమములు మారువరకు జిల్లాసంఘములుయింతవరకు అమలులోనున్న ప్రకారము స్థాయిసంఘమునకు జతపరచబడు రుసుము (రు. ౨౫౦) చెల్లించిన, ఆజిల్లాసంఘము దానిక్రిందవున్నఅన్ని సంఘాలు స్థాయిసంఘము క్రమవిధమైనవిగా ఎంచును, ఈ పట్టీసంఘములన్నియు స్థాయిసంఘముయొక్క కార్యవిధానమునకు లోబడిపనిచేయును.

(అ) పట్టీసంఘములేని గ్రామాదుల సభ్యత్వపు రుసుము తాలూకాసంఘమునకు రెండు అణాలు జిల్లాసంఘమునకు మిగతరెండుఅణాలు చెందును. పైసంఘములలో ఏసంఘమైనను ఆజిల్లాలో పనులుచేయుచిరాళ్లనుకూడ పైసూత్రముల ప్రకారమే ఆయాస్థానికసంఘములకు చెందును.

(ఆ) జిల్లా, తాలూకా, పట్టీసంఘముల పరస్పరసంబంధములు బాధ్యతలనునిర్ణయించి నియమములను సిద్ధపరచుటకుగాను జిల్లా, తాలూకా, పట్టీసంఘముల కార్యదర్శుల సమావేశము కేంద్రస్థానమున స్థాయిసంఘాధ్యక్షుల యాజమాన్యమున అచిరకాలమున, జరుపబడవలెననియు ఆనియమములు కార్యకారిణీసభవారిచే అంగీకరించబడినతరువాత అనులులో పెట్టబడవలయుననియు స్థాయిసంఘకార్యదర్శిగారు ఈవిషయమై తగుఏర్పాటుగావించవలయుననియు తీర్మానింపనైనది

సంస్థానాలలో సత్యాగ్రహాభిలాష

గాంధిమహాత్ముని సూచన

వర్ధా డిసంబరు ౨౨

సంస్థానాలలో యుద్ధవ్యతిరేకపు సత్యాగ్రహముచేయవచ్చునటకు మహాత్మాగారు మేవారు, రాజపుటానా, హిమాలయప్రాంతముల సంస్థానములు కొన్నిటినుండి మహాత్మునివద్దకువచ్చిన ప్రతినిధులు అడిగినప్రశ్నకు సమాధానంగాకూడదని చెలిపిరి.

మరొకప్రశ్నకు బదులుచెప్పుచు, కాంగ్రెసు కమిటీల కార్యవర్గముగాకూడా నుండే ప్రజామండలి సేవకులపట్టిక ప్రజామండలి అధ్యక్షునిద్వారాయే పంపబడవలెననియు, సత్యాగ్రహంలో చేరదలచు ప్రచారకులు అవసరమైనయెడల ప్రజామండలిపరిమితయమై ముందుఏర్పాటుజేసి చేరవచ్చుననియు చెప్పిరి.

బ్రిటిషుకంటోనుమెంటులలో సత్యాగ్రహంచేయవచ్చునాయని యడుగగా అట్లుచేయవచ్చును గాని అదిమంచిదికాదనిరి.

రైలుబండ్లలో సత్యాగ్రహం చేయవచ్చునాయనికోరగా అట్లుచేయగాదనియు, అదిఅల్లరికి కారణముకావచ్చుననియు. ప్రయాణీకులశాంతికి భంగం కలుగజేసినట్లగుననియు మహాత్ముడు చెప్పెను. గ్రామాదులలో కాలినడకపై వెళ్లి సత్యాగ్రహంచేయుటే నేను నిర్దేశించినపద్ధతి మహాత్ముడనెను,

మునిసిపాలిటీల, జిల్లాబోర్డులసభ్యులు, యితరులునుకూడా సత్యాగ్రహంచేయవచ్చునాయనియడుగగా, ఆవిషయం ప్రస్తుతంచెప్పవీలులేదనియు. మౌలానా ఆజాదుగారితో మాట్లాడినమీదట ఆవిషయమైకొంతదెలుపుటకు వీలుండవచ్చుననియు, మహాత్ముడనెను

ప్రకటింపబడని వ్రాతలు

మాకు ఈ క్రిందివిషయములనుగూర్చి చేరియున్న వ్రాతలను ప్రకటించజాలమని విచారించుచున్నాము:

౧ గురు సమారాధన (గ్రంథాలయస్థాపితం) (పద్యాలు ...)

౨ గోరంట (నార్యానీటశాలా ...) (గా... ఒకగ్రామవాసిదిచ్చు (...) క్రిగామైన్యాపారముల (పత్రిక ...)

౩ ఆగ్రహర్యాయ సేవాసమితి ... స్వయం

౪ శిక్షాసంస్కారము

౫ ... మాయ ...

౬ ... తిరుమల ...

... చింతామణి ...

శ్రద్ధానందస్వామి బలిదానదివసము

నల్లగొండలో

[స్వ. వి.

౨౩ డిసెంబరు సోమవారం సాయంత్రము 5 గంటలకు నల్లగొండ ఆర్యసమాజ భవనమున శ్రీ శ్రద్ధానందస్వాములవారి బలిదాన దివసోత్సవ సందర్భమున శ్రీమాన్ సీతారామరెడ్డి వకీలు గారి అధ్యక్షతతో సభజరిగెను. సంధ్యాగ్నిహోత్రానంతరం శ్రీమాన్ వెంకటరెడ్డిగారి భజనలయినపిమ్మట శ్రీమాన్ నటరాజగారు శ్రద్ధానందస్వామివారి జీవితమునుగురించి చెప్పిరి. శ్రీమాన్ పండిత ధ్రువదేవునిద్ధాంతిగారు చాలావిపులముగా స్వాముల వారి జీవితచరిత్రమును చెప్పుచు గురుకుల్ కాంగడీ, జాలంధరు కన్యామహావిద్యాలయమును స్థాపించి భారతదేశమునకు యెంతయో మేలు చేసినారు. మరియు హిందూ ముసల్మానుల ఐక్యతకొరకై చాలా ప్రయత్నపడెను. అంత్యమునకు అబ్దుల్ రషీదు అనువానిచే చంపబడెను. స్వాములవారు సృష్టిలె నప్పటినీతమఅంత్యసమయమున శాంతముగ, ప్రాణములనువిడిచిరికాని శుద్ధిసంఘటనమునందు ప్రాణమునుబోసిపోయిరి. నేను వారిఆదర్శనముకొరకు ప్రభాతమునను హిందు (ఆర్య) జాతి జీవంతముగా నున్నదనిరి,

సూర్యాపేటలో

[స్వ. వి.]

౨౩-౧౨-౪౦ సోమవారం ౪ గంటలకు సూర్యాపేట ఆర్యసమాజభవనమున స్వామిశ్రద్ధానందుగారి బలిదానదినము జరుపుటకై సుమారు ౨౦౦ స్థానిక పౌరులు సమావేశమైరి. శ్రీ దేవప్రకాశ్, మరియు శ్రీ వీర్ బల్ గారి సుమధురమైన భజనలు హిందీలో జరుపబడినవి.

పండిత హనుమంతరావుగారు (సిద్ధాంతిరత్న) స్వామి శ్రద్ధానందగారి జీవితచరిత్రను ప్రసంగించిరి "మనముప్రపంచమున సృష్టింపబడినందులకు మానవధర్మములన్నిటిని ఆచరింపవలయును లేనిచో మనజన్మవ్యర్థ. స్వామిశ్రద్ధానందుగారు దేశసేవకై తమప్రాణములనుగూడ కోలుపోవుటకు వెనుదీయలేదు. వారిదేశసేవామాహాత్మ్యముచే మనభారతవర్షములో ప్రతిగ్రామమున వీరి బలిదానదినమును జరుపుచున్నారుఅని ఉద్బోధించిరి.

ముస్లిం విద్యార్థి సంఘమువారి అంత్యసందేశము.

పాకిస్తాన్ నవ్యవస్థను సాధించుకొనుటకై ఫిబ్రవరి నెల ౨౨వ తేదిలోగా ఒక ఉద్యమమును ప్రారంభించవలెనని అఖిలభారత ముస్లింలీగువారికి అఖిలభారత ముసల్మాను విద్యార్థులలీగువారు అంత్యసందేశము నిచ్చిరి. విద్యార్థులలీగుస్థాపకుడును, కౌన్సిలర్యును మహమ్మదలీజిన్నాగారుడిసెంబరు ౨౭వ తేదినకలకత్తాముసల్మానువిద్యార్థిసంఘ మహాసభయొక్క ప్రథమసమావేశమునందు అధ్యక్షతవహించి ఉపన్యసించుచు తెలిపిరి. ఖాన్ బహాదర్ అబ్దుల్ మొమిన్ గారు సభనుప్రారంభించిరి.

క్రొత్తవెండి రూపాయీలు

ఇండియాప్రభుత్వమువారు సగమువెండి లోహము, తక్కినది ఇతరలోహము కలిపి క్రొత్త రూపాయలను తయారుచేయుటకు తీర్మానించినారు అరూపాయలు త్వరలోనెయాస్తె వెళ్లగలవు. ఇప్పటివరకులోనున్న రూపాయలలో ౧౬పాళ్లలో ౧౧వెండియు, మిగతచక్కపాలు ఇతరలోహమున్న అయియున్నది. ఇప్పుడెంగవక్కువ వెండిరూపాయలలో పెట్టుటగ్గను ఇండియాప్రభుత్వమువారు ఒకప్రకటనలో తెలిపినారు. అనగా, ఇకమీదఇప్పటివలెరూపాయలు, పాళ్లలో సగముమాత్రమే వెండిపెట్టుట మంచిదనివారునిశ్చయించినారు ఈ రూపాయలవంటివి దొంగరూపాయలను కొందరు సృష్టించుటకు సాధ్యముకానివిదిమున క్రొత్తరకపు అంచులను క్రొత్తరూపాయలకు పెట్టెదరట.

వ్యాపారం ఎక్కువైనందున రూపాయలు ఎక్కువవసరమైనది అనేకులు రూపాయలను దాచిపెట్టుకొనుచు నుటవల్ల నాణెములలోని రూపాయలు తక్కువగుచున్నవి. ఈలోటునుభర్తీ చేయుటకే-కొంతరూపాయలవేయవచ్చును గాని, వెండిగాను ప్రస్తుతంధర సౌకర్యమైనది కాదు. అందువల్ల క్రొత్తరూపాయలు అధికంగానిర్మించవలెనని నిశ్చయించినామని-ఇండియా ప్రభుత్వమువారు తమప్రకటనలో తెలిపినారు.

(దారాషికో-ఔరంగజేబుల యుద్ధము — ...)

నా యువహృదయమందు యేమనరాని నేనాసమేతము ... ప్రవేశముగా నెచ్చటికో వెళ్లుచుండెను. దూరనుండి బుందేలా-ఖండవీరసైన్యము వేగముగా చంబలానదివైపు నడచుచుండెను, యోధులందరు వీరరసముతో మలగూగుచుండిరి. ... కుమారులకొరకింపెను ... బుందేలావీరుల గౌరవము మీచేతులోనున్న దనెను.

నేడామె ప్రతియోగము మనస్సుమండెను ... బుందేలావీరుల దర్శించి రాజపుత్రవీరుల ... అప్రాంతమందు రాజపుత్రుల ... దెను. అతడు బుందేలాసైనికులనొకచోటదాచి పాదుషాహాదా సైన్యము వాయువ్యదిశవచ్చి నదీతటమున ... శత్రువులు వేరొకవైపునుండీ నదిదాటుటకు ... దారాషికో ... బుందేలా సైన్యము ఆకస్మాత్తుగా నదిని దాటుటకారంభించిరి. దారాషికో సైన్యము ... బుందేలావీరులు ఏకఘంటలకాలములో నదినిదాటిరి. ... మురాద్ మరియు సతనిస్త్రైన్యము ... ఘంటలకాలములో (౨౦౦) బుందేలా యోధులు నిహతులయిరి, రాజా మరియు మహేంద్రసింగ్ వేరొకచోటనుండి నదిదాటిరి.

రాజానుజాంచినంతనే బుందేలలకు ధైర్యమయ్యెను. సాదుషాహావారల సైన్యముగూడ "అల్లా హొ అక్బర్" యని రణసన్నద్ధులయిరి. చక్రవర్తి సేనలో ... యుద్ధము ... రణభూమి ... భీకరసంగ్రామము ... మురాద్ మరియు ... సైన్యమునకు ... బుందేలావీరుల ... చక్రవర్తిసేనలను వెనుకనుండి తాకగనే శత్రుసేనలు చిన్నాభిన్నమై పలాయితులయిరి ఔరంగజేబు మరియు మురాద్ జయించిరి. ఈబుందేల వీరుల సహాయము ... యుద్ధము ... ఈమె విజయము ... వీరవనిత ... చంపతరాయ ... మహారాణి ... సారంధ!

సమరభూమిలో ... కొంతకాలము ... మొగలాయి ... వీరసైనికులుండిరి ... విజయము గాంచిన సైనికులు లూటీకి తెగబడిరి. ఇంతకుపూర్వము వీరువీరులతో పోట్లాడుచుండిరి ... యుద్ధము జరుపుచున్నారు. అప్పుడువీరత్వము మరియు ... దుష్టలత్వము ... దుమనుదాలు పశువులయిరి కాని వారిప్పుడును శూలకన్ను న న్యాయము గానుండిరి

దారాషికోయొక్క సేనానాయకుడగు వలీబహదుర్ ఖాన్ ను గాయములనేకములు గలిగినందున నచ్చటనేపడియుండెను ... తురగమతనిదగ్గరనిలిచి తోకతో నీగలవిసరుచుండెను రాజాగుర్రమునుజూచి ... "బ్రాతా, దీనిపైకి ... చెరువునకు దారినిబ్రతికియుండ గాపట్టుకొనినవారలకు ... మిత్రు" నిమాజ్ఞాపించెను. ఇది ఈరాఫ్ ... యొక్క మిక్కిలి సుందరమైన గుర్రము.

యోధులు నాలుగువైపులనుండియుమిరి, ... ఆశ్రయత్నము ... దానిని సమీపించుటకు ధైర్యము ... యెను.

సారంధ డేరాలోనుండి ... నిర్భయముగా గుర్రమునుసమీపించెను ఆమె ... సమలలో ... గుర్రము తలవంచెను. ... మోమువైపు ... కప్పు ... సమీపించెను. గుర్రము ఆమెవెంటనే ... మాదిరినడచుచుండెను.

కాని గుర్రము సారంధతోగూడ నిష్ఠూరము జరపిన బాగుండెడిది. ... రాజసరివాగముచను ... పైన వృగముగా మారెను.

(సశేషము)

గౌరవ మేజిస్ట్రేటుల సత్యాగ్రహము

సంయుక్తరాష్ట్రమందు కాంగ్రెసుమంత్రివర్గము అధికారంలోనుండినపుడు అలహాబాదు నగరంలో నియమింపబడియుండిన గౌరవమేజిస్ట్రేటులందరును తమపదవులకు రాజీనామా లిచ్చి సత్యాగ్రహముచేయదలిగురని అలహాబాదు పట్టణసత్యాగ్రహసంఘమువారికి తెలియజేసిరి ... తెలుపవలసినదిగ కోరబడినారు.

సంవత్సరము చందా
రూ. హాలీ మూ...
ఆరుమాసాలకు
౩ రూపాయలు
బ్రిటిషిండియాలో
సం॥ చందా
... రూ.
సాలాప్రతి ...
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

Volume 15 **Hyderabad-Dn.** **Monday 30 December 1940** **Number 66**

భూకైలాస్

ఈ తెలుగు టాకీచిత్రము ఇపుడు సికింద్రాబాదులో "ఇందర్ టాకీసు" భవనములో ప్రదర్శించబడుచున్నది. ఈచిత్రమునందు మొట్టమొదటి విశేషమేమన, ప్రతియంశమును మితిమీరి వికారముకలిగించకుండ దానిదాని ప్రాముఖ్యమునకు తగినపరిమాణములో నున్నది, శృంగారరసము వీరరసము, అద్భుతరసము, హాస్యరసము, భక్తిరసము-వీటిన్నిటికిని ఈ చిత్రమందు దానిదానికి తగినస్థానము ఇవ్వబడియున్నది రంజకములైన సంభాషణలున్నవి. ఫోటోగ్రఫీ చాలనిర్దుష్టము; నానాక్షణముల ప్రదర్శనము కనులపండువుగానున్నది. బ్యాకుగ్రౌండు సంగీతము హాయి గూర్చుచుండును. తెలుగులోని పౌరాణిక చిత్రములలో మంచిచిత్రము. జనులు గుంపులుగుంపులుగా చూడవచ్చుచున్నారు,

నోటీసు

బస్సులలో ప్రకటనచేయుటకై మెసర్సు కమ్మర్షియల్ పబ్లిసిటీకంపెనీ, సికింద్రాబాదు,వారు మాఏజంట్లు

చీఫ్ కమ్మర్షియల్ మేనేజర్

మ.ఘ.వ, నిజాంస్టేటురైల్వే

సికింద్రాబాదు

మొదటిపేజి తరువాయి

౨౯వతేది సాయంకాలము హాలెండు రాణి లండనునుండి హాలెండులోను, వెస్టిండీస్‌లోను ఉండేతన ప్రజలనుద్దేశించి "ఇటీవలకొన్ని నెలలనుండి పరిస్థితులు పూర్వముకంటె బాగుపడినవి. కుడక మనకు జయముకలుగగలదను విశ్వాసము ఇదివరలోకంటె ఇపుడుమనకు హెచ్చినది. అజయము వచ్చునంతవరకు తొందరపడిఏమిగాని చేయక ఓపికతో నుండవలెనని చెప్పెను.

౨౭వతేదిరాత్రి చాలసేపటివరకు బ్రిటనుపై జర్మనువిమానాల దాడులు లేకుండెను. ౨౭వ అదినాడు వేసవన ఫ్రెంచి సముద్రతీరమునందలి జర్మనుల పెద్దతుపాకులప్రయోగము బ్రిటిషువదతీరమందలి డోవరు పైకిచేయుబడెను. కానినష్టముకలుగలేదు. ఆనాటిరాత్రి జర్మను విమానాలు బ్రిటనుపై తీవ్రమైనదాడి జరిపెను. పగటిపూట దాడులు అంతగొప్పవికావు: కాని బ్రిటను ఆగ్నేయభాగంలో కొంతనష్టము కొందరికి గాయాలుకలిగెను. ౨౭వ తేదినాడు బ్రిటిషువిమానాలు జర్మనీపైకి ... ని, జర్మనీఆక్రమణలోనుండే రాజ్యాలపైకిగాని దాడిచేయుటకు పోలేదు: ౨౭వతేది ఉదయంలో అరియంటులో జర్మను జలాంతర్గాముల మూలస్థానముమీదికిని, బ్రిటనీలో విమానాశ్రయాలమీదికిని పోయి బాంబులు వేసెను. ఫ్రెంచి సముద్రతీరంపై ఒక జర్మను విమానము బ్రిటిషువారిచే క్రిందికి కూల్చివేయబడెను

నార్వేరాజుగారు ౨౭వతేదిన లండనునుండి తమప్రజలనుద్దేశించి ఇట్లుబ్రాడ్‌కాస్టులో చెప్పిరి అస్వతంత్రమైయున్న నార్వేలో నార్వేయులు క్రిస్మసుపండుగను సరిగాచేసికొనజాలరు.

బ్రిటిషుప్రధాని చర్చిల్‌గారు న్యూజీలెండు ప్రధాని తనకుపంపినక్రిస్మస్ అభినందనసందేశమునకు సమాధానమిచ్చుచు, "అన్నిరంగాలలోను

పంటలనష్టం-రైతులకష్టం

కరీంనగరంజిల్లా ప్రత్యేకమాఫీలకై మొర

కరీంనగరము-౨౫-౩-౫౦

ఈ సంవత్సరము కరీంనగరంజిల్లాలో పంటలు పూర్తిగాపోయినందున రైతులు పునాస అబికిస్తులలో సగమైనా మాఫీలుకావలెననియు, నిరటి బరాయిందాకూడ మాఫుకావలెననియు, సర్కారువారికి మొరపెట్టుకొనిరిగదా. ఈజి

దొరకేపనిఅవకాశమును పట్టుకొనిజయముపొందువరకు మేముపట్టుదలతో పోరాడగలము.

జనరల్ డీగాల్ గారు ఫ్రాన్సుతిరిగి స్వతంత్రముకావలెననికోరుచున్న ఫ్రాన్సులోని ఫ్రెంచి ప్రజలనుద్దేశించి డిసెంబరు ౨౯వతేది రాత్రి బ్రాడ్‌కాస్టుచేయుచు, ఆట్టి ఫ్రెంచిప్రజలందరును జనవరి ౧వతేదిన ఇండ్లలోనుండి బయటికిరాకుండ ఉన్నచో మౌనముగా ఇప్పటితమ అస్వాతంత్ర్యముయెడ ఆక్షేపణ తెలిపినట్లగును"అనిచెప్పిరి. భారతదేశంలోని ఫ్రెంచిప్రదేశాల గవర్నరు పంపిన సందేశములోకూడ అదేవిధంగా జనవరి ౧వతేది మధ్యాహ్నము ౨ గంటలనుండి ౫ గంటలవరకు ఫ్రెంచివారలు తమఇండ్లలోనుండి బయటికి రాకుండఉండవలెననిసూచించిరి.

హిట్లరుగారు క్రిస్మసుపండుగనాడు, జర్మనీకి పడమటనున్న ఫ్రెంచిసేనలతో కాలముగడిపిరట,

సరిగా క్రిస్మస్ మొదటిదినమగు డిసంబరు ౨౫వతేదిన ఇటాలీయవిమానాలు గ్రీసులవకు కార్ఫు, ల్యూకాస్‌దీవులపై బాంబులు వేయుటచే కార్ఫులో ౧౫ మందిచచ్చిరి, ౩౦ మందికి గాయాలయ్యెను. బ్రిటిషువారు విమానాలలో అదేకార్ఫుదీవిపై చాలక్రిందుగా పోవుచువందలకొలది క్రిస్మస్ బహుమతులను క్రిందికిజారవిడిచిరి.

లాకు ప్రత్యేకపుమాఫీలు (అబీలో ఒకఅణాతప్ప) యివ్వబడలేదు. పైగానిరుడు పునాసకిస్తుయొక్క సగముబరాయిందాకూడ వసూలుచేయుటకై ఇక్కడతాలూకుదారుగారు ఆజ్ఞాపించినట్లు తెలియుచున్నది. మొన్న నేఅనగా ౨౧-౩-౫౦ ఫ. నాడు పటేలు పట్వారీలతో (వారుపరీక్షలకై కరీంనగరము వచ్చియుండిరి) పరీక్షలకై వేసినగుడారములో బరాయిందారకము ౩౦ రూ చెల్లించేపట్టాదార్లనుండిమాత్రము వసూలు చేయవద్దనియు, తక్కినవారందరిదగ్గరినుండి వసూలుచేయవలయుననియు తాలూకాదారుగారుచెప్పిరి. అప్పుడే పటేలుపట్వారీలు ఈక్రిందివిధముగా వివరణనుకోరిరి. ౩౦ రూ. పట్టేదారంటే ౩౦ రూ. చెల్లించే షిక్మీదార్లకందరికిని వర్తించునా లేదా? ౩౦ రూ.అనగా ఒకపునాసకిస్తుమొత్తమేనా? లేక పునాసఅబీకిస్తులమొత్తముకలిసియా లేక సంవత్సరమాసాంతము చెల్లించేమొత్తమా?

దీని పైనోక్కమాయుడని తాలూక్దారుగారు గద్దించిరి. వారందరును నోర్లుమూసుకొనిరి,

ఆచరణలో ఒకనిపేర పట్టాయుండిదానిలో అనేకులు షిక్మీదార్లుండి పట్టాభూమిని భాగాలుచేసుకొని ఎవ్వరిదివారే భోక్తంచేసుకుందురు. నామమాత్రము ఒకనిపేర పట్టానుండుటచేకాని తనభాగముభూమితప్ప తక్కినభాగస్తులభూమిపై అతనికేమియు ప్రసక్తియుండదు. సామాన్యముగా ఒకొక్కపట్టేదారుపేర ౧౦౦ రూ. పైన శిస్తుగలిగినభూమి పట్టాయుండును, కాని అతనికుండేభాగమేస్వల్పమో. ౩౦ రూ అంతకులోపుపట్టా ఏవ్యవసాయేతరులకు మాత్ర

మాఉండును. వ్యవసాయమే వృత్తిగలిగినవారికి ౩౦ రూ.పైన శిస్తుగలిగినపట్టాలు కొందరిపేర ఉండి తక్కినవారందరు షిక్మీదార్లుగానుందురు. అందుచేత ౩౦ రూ. శిస్తుగలిగినపట్టేదార్లకే బరాయిందావసూలు ఆపివుంచాలంటే ఆచరణలో రైతులకు ఎవరికిని ఈ సౌకర్యంలేకుండాపోతుంది, పంటలు ౩౦ రూ.పైవారికిని లోపలివారికిని ఎవరికీ పండలేదు, అందరుకష్టపడ్డారు, పంటలేమియుపండకపోయినప్పుడు వారిదగ్గర ఏమియులేనప్పుడు బరాయిందాచెల్లించుటకు వారికి శక్తియెక్కడినుండివచ్చును ఇట్టిహుకుంవల్ల కౌలుదార్లుకూడా ఈలాభము పొందలేకపోవుచున్నారు, తక్కినజిల్లాలకంటె ఈజిల్లాకుఅబీలో ఒకవీసమూ ఎక్కువమాఫీయివ్వటలో ప్రభుత్వమువారు యిచ్చటిపంటలపరిస్థితిని గమనించినారనియేచెప్పవచ్చును. ప్రభుత్వమువారు ఈవిషయమున శ్రద్ధతీసుకొని ఈజిల్లాకుప్రత్యేకమాఫీల ఆజ్ఞలు వెంటనే జారీచేస్తారని రైతులుఆశతో క్షణక్షణము నిరీక్షించుచున్నారు.

బి-ఎల్లారెడ్డి

మహర్షి జీవనచరిత్రము హరికథ

హైదరాబాదు (దక్కన్). బహుమాన ౨౦ విక్రమసంవత్సర పుష్య శు॥ ౨ సోమవారము సాయంకాలము ౬౹ గంటలకు హైదరాబాదు గోషామహల్ ఆర్యసమాజమందిరమున శ్రీయుత అంజనేయకవిగారిచే మహర్షి దయానందులవారి జీవనచరిత్రము హరికథరూపముగా చెప్పబడును గానసకాలమునకు ప్రజలుదయచేసి లాభముపొందగలందులకు ప్రార్థన.

ఇట్లు,
మంత్రి,
ఆర్యసమాజము
గోషామహల్

అఖిల హైద్రాబాదు ఉపాధ్యాయ మహాసభకు

తగ్గింపు రిటర్న్ టిక్కెట్లు

9 నుండి 12 జనవరి 1941 వరకు(రెండురోజులూ కలుపుకొని)యీ రైల్వేలోని ఏస్టేషను నుండియైన వరంగల్‌కు, అచ్చట 11, 12 జనవరి 1941 తేదులలో జరుగబోవు అఖిల హైద్రాబాదు ఉపాధ్యాయ మహాసభకు పోవు ప్రతినిధులకు, లేక అధికారులకు యీక్రింద వివరింపబడిన ప్రకారము తగ్గింపు రిటర్న టిక్కెట్లు యివ్వబడును. టిక్కెట్లు కొనువారు మహాసభా అధ్యక్షుని వద్దనుండిగాని, కార్యదర్శి వద్దనుండిగాని, నిర్ణీతమైన ఫారముపైన ధృవపత్రము తేవలయును.

ఛార్జీలు:—

1, 2 తరగతులు	ఎంతదూరమైనను	1½ ప్రయాణపు చార్జి
3 వ తరగతి	" "	1½ ప్రయాణపు చార్జి కాని కనీసము బి. జి. 2-12-0 లేక హాలీ 3-5-0లకు తక్కువ గాకుండా నుండవలయును.

ఈ తగ్గింపుటిక్కెట్లతో తిరుగుప్రయాణమును ౧౬ జనవరి 1941 తేది అర్ధరాత్రిలోగా పూర్తిచేసుకొనవలయును.

మామూలుగా అధికముచేయబడిన చార్జీలు తీసుకొనబడవు.

యింకాయితరవివరములను మీకుదగ్గర స్టేషన్ మాస్టరు

లేక

చీఫ్ కమ్మర్షియల్ మేనేజరు

మ-ఘ-వ- నిజాంస్టేటురైల్వే

సికింద్రాబాదు

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad-Dn. Editor- S. Prathapa Reddy B. A B.L.,